

నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
శుక్రవారం 17-5-2024 పేజీలు 6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం


## మిథిలాపురి కాలనీలో బిల్డర్ల బరితెగింపు

**-అక్రమ కట్టడాలతో దోపిడీ-కన్నెత్తి చూడని జీవీఎంసీ జోన్-2**

**-కాసుల కక్కుర్తిలో టౌన్‌ప్లానింగ్-యథేశ్చగా అక్రమ నిర్మాణాలు**




**విశాఖపట్నం, మే 16, మేజర్‌న్యూస్ :** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడ ప్రాంతంలో అక్రమ కట్టడాలు కూడా అంతే వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. వీధి వీధినా అక్రమ భవనాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. జీవీఎంసీ అధికారులు కాసులకు కక్కుర్తిపడి అడ్డగోలు అనుమతులు ఇస్తున్న నేపథ్యంలో బిల్డర్స్ కూడా బరితెగిస్తున్నారు. వి ఎల్ టి ట్యాక్స్ కట్టకుండా అడ్డగోలు నిర్మాణాలు చేపడుతున్నారు. జివీఎంసీ అధికారులకు బిల్డర్స్ ఇస్తున్న మామూళ్ళ మత్తుతో కనీసం వాటి వైపు కూడా చూడని పరిస్థితి ఉంది. దీంతో బిల్డర్లు మరింత బరితెగించి తమను ఎవరు ఏం చేస్తారులే అన్న ధీమాతో అడ్డగోలు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. మిథిలాపురి కాలనీలో అయితే గతంలో ఎన్నడూ లేనంతగా గత రెండు మాసాలుగా అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. రాత్రి రాత్రే అక్రమ నిర్మాణాలు పూర్తి చేసేస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు. మిథిలాపురీ వుడా కాలనీలో కార్ షెడ్ లు, కారు వాష్ షెడ్లు, కమర్షియల్ షెడ్ లు నచ్చినట్టు కట్టేస్తున్నారు. దీంతో వాహన చోదకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. జీవీఎంసీ నుంచి గానీ, స్థానిక వార్డు సెక్రటేరియట్ అధికారుల నుంచి గానీ ఎలాంటి అనుమతులు లేకుండా అడ్డగోలు నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ ప్రాంతంలో ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరిగినా భారీ నష్టం జరిగే ఛాన్స్ ఉందని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. దీనికంతటికీ కక్కుర్తి కంత్రీ బిల్డర్లు చేపట్టే నిర్మాణాలేనని కోడై కూస్తున్నారు. బిల్డర్లు అడ్డగోలు నిర్మాణాలు చేపట్టి అడ్డగోలు వ్యాపారాలు చేస్తూ సామాన్యులను నిలువునా బురిడీ కొట్టిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే భారీ మొత్తాలకు ఆయా నిర్మాణాలను సామాన్యులకు అప్పగిస్తూ దోచేస్తున్నారు. అటు జీవీఎంసీ, ఇటు సామాన్యులను నష్టపెడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. జీవీఎంసీ జోన్2 టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఎన్ని ఫిర్యాదులు చేసినా కాసుల మత్తులో ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ ఇలాంటి అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

## విజయనగరం విజేత ఎవరు?

**-నియోజకవర్గంలో తీవ్ర చర్చ-అభివృద్ధి, సంక్షేమాన్ని నమ్ముకున్న కోలగట్ల**

**-ప్రభుత్వ వ్యతిరేకతను నమ్ముకున్న అదితి గజపతి రాజు-విజయంపై బెట్టింగ్‌లు?**


గొర్లె సూరిబాబు
(విజయనగరం-మేజర్ న్యూస్)








విజయనగరం అసెంబ్లి నియోజకవర్గంలో విజేత ఎవరు అనే విషయం పై తీవ్రమైన చర్చ జరుగుతోంది. విజయనగరంలో ఎక్కడ చూసిన ఎవరు గెలుస్తారు అనే విషయంపై చర్చించుకుంటున్నారు. విజయనగరం జిల్లాలో విజయనగరం నియోజకవర్గం అత్యంత కీలకమైన నియోజకవర్గం. విజయనగరం నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ అభ్యర్థిగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, తెలుగుదేశం పార్టీ తరపున మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు కుమార్తె అదితి గజపతి రాజు పోటీ చేస్తున్నారు. వైఎస్సార్సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోలగట్ల వీరభద్రస్వామి నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి సంక్షేమం గెలిపిస్తాయని నమ్మకంతో ఉండగా ప్రభుత్వ వ్యతిరేకత తనకు కూలంగా ఉందని పూసపాటి అదితి గజపతి రాజు ఆశతో ఉన్నట్లు తెలుస్తోంది. నియోజకవ ర్గంలో పోలింగ్ రోజున రెండు ప్ర ధాన పార్టీల నాయ కులు కార్య కర్తలు తమ స్వంత ఎన్నికల కంటే ప్రతిష్టా త్మకంగా తీసుకుని పని చేశారు. పోలింగ్ ముగిసే వరకుపోలింగ్ కేంద్రాల వద్దే ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు ఉండి ఓటింగ్ జరిపించారు . కోలగట్ల వీరభద్రస్వామి పట్టణంలో చేసిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిస్కారానికి కృషి చేశారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేలా కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, సీసీ రోడ్లు, విద్యుత్ అలంకరణ, ఫౌంటె న్లు, మహిళా పార్కు, ఆచంట పార్కు, ప్రముఖుల విగ్రహాలు ఏర్పాటు చేశారు. అంతే గాకుండా ప్రజల కష్టసుఖాల్లో నేను ఉన్నానంటూ భరోషా కల్పించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పూసపాటి అదితి గజపతి రాజు ప్రభుత్వ వ్యతిరేకత మీదే ఆధారపడి ఉన్నారు. ప్రభుత్వం చేస్తున్నప్రజా వ్యతిరేక కార్యక్రమాలు తనకు కలిసి వస్తుందన్న ఆశతో ఉన్నట్లు తెలుస్తోంది. కోలగట్ల వీరభద్రస్వామి తాను చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని నమ్ముకుని గెలుపుపై ధీమాతో ఉన్నట్లు సమాచారం. ఇండిపెండెంట్ అభ్యర్థిగా విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత పోటీ చెశారు. తనకు పార్టీ అన్యాయం చేసిందని స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే మీసాల గీత స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తుండడంతో వైఎస్సార్సీపీ విజయానికి సహాయ పడుతుందని భావిస్తున్నారు. మీసాల గీత ఎన్ని ఓట్లు చీల్చుతారో అన్ని ఓట్లు తెలుగుదేశం పార్టీకి ఎక్కువ శాతం మైనస్‌గా మిగతా 2లో

## కార్యకర్తల కష్టాన్ని ఎప్పటికే మరవను

**ఉత్తర వైసీపీ పార్టీ శ్రేణుల ఆత్మీయ సమావేశంలో కేకే రాజు**




**మద్రిపాలెం, మే16, మేజర్‌న్యూస్:** జరిగిన ఎన్నికల్లో పార్టీ కోసం ఎండనక, వాననక రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసిన కార్యకర్తల కష్టాన్ని ఎప్పటికీ మరవనని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కే.కే రాజు అన్నారు. ఈ మేరకు బిర్లా జంక్షన్లో గల బొత్స కన్వెన్షన్ హాల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొల్ల బాబురావు రావు గారు మాట్లాడుతూ విశాఖ ఉత్తర నియోజకవర్గం నుండి గత ఎన్నికల్లో పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందినా ఎల్లప్పుడూ కార్యకర్తల మధ్యలో ఉంటూ వారి సమస్యను తన సమస్యగా భావిస్తూ ఈ ఐదు సంవత్సరాలు నియోజకవర్గాన్ని గెలిచిన ఎమ్మెల్యేల కంటే ఎక్కువగా అభివృద్ధి చేయటమే కాకుండ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికి ఎల్లప్పుడూ అందుబాటులు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి నేనున్నానంటూ ధైర్యం కల్పించాలని అన్నారు. నా రాజ్యసభ నిధులు ఈ నియోకవర్గంలో వెచ్చించి నియోకవర్గం అభివృద్ధికి నా వంతు కృషి చేస్తామని ఆయన అన్నారు. కే.కే రాజు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయంగా జన్మనిస్తే నాకు పుర్జన్మనిచ్చినది ఈ నియోజకవర్గ ప్రజలు, నాయకులేనని ఆయన అన్నారు.

## మళ్లీ వైసీపీదే అధికారం

**విశాఖ వేదికగా జగన్ మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం**
**85 శాతం కుటుంబాలకు మేలు చేసిన వైసీపీ ప్రభుత్వం**
**మెజార్టీ ఎంపీల్ని గెలుచుకుంటాం**
**ఏపీ అవసరాల్ని ముడిపెట్టి కేంద్రానికి మద్దతిస్తాం**
**మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టీకరణ**




**విశాఖపట్నం, మే 16, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీదే మళ్లీ అధికారమని గత ఎన్నికల్లో కన్నా ఒక్క సీటయినా తమకు అధికంగా వస్తుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి, గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ ధీమా వ్యక్తం చేశారు. విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ కార్యాలయంలో గురు వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏకపక్ష విజయాన్ని సాధిస్తుందని తెలియజేశారు. విశాఖ వేదికగా జగన్మోహన్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారని మిగతా 2లో

## కౌంటింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**ఈవీఎం స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతపై దృష్టి సారించాలి**

**ఆర్వోలకు సూచించిన జిల్లా ఎన్నికల అధికారి మల్లికార్జున**




**విశాఖపట్నం, మే 16, మేజర్‌న్యూస్:** జూన్ 4వ తేదీన జరగబోయే కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేసుకోవాలని, ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయా నియోజకవర్గాల ఆర్వోలకు, ఇతర అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున సూచించారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో గురువారం ఉదయం నిర్వహించిన సమావేశంలో మిగతా 2లో

## ఏపీఎల్ వేలంలో నితీష్ కుమార్‌రెడ్డి రికార్డ్

**- రూ.15.60లక్షలకు దక్కించుకున్న మర్లిన్ గోదావరి టైటన్స్- నాలుగు కేటగిరీల్లో ఎంపిక చేసుకున్న ఫ్రాంచైజర్లు- ఐపీఎల్ తరహాలో ఏపీఎల్ నిర్వహణ- ఆంధ్ర క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యం- ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపీనాథ్‌రెడ్డి**




**విశాఖపట్నం, మే 16, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీల్) సీజన్ – 3 ఆటగాళ్ల వేలంలో కె.నితీష్ కుమార్ రెడ్డి ఏపీఎల్ చరిత్రలోనే రికార్డు ధర పలికారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) నేతృత్వంలో ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ నిర్వహించిన టోర్నీకి సంబంధించి ఆటగాళ్ల వేలం గురువారం విశాఖపట్నంలోని ఓ హెూటల్‌లో నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ జట్టు తరపున ఆడుతున్న కె.నితీష్ కుమార్ రెడ్డిని మార్లిన్ గోదావరి టైటన్స్ జట్టు వేలంలో రూ 15.60 లక్షలకు దక్కించుకుంది. ఈ వేలంలో రాష్ట్రవ్యాప్తంగా నాలుగు కేటగిరీల్లో 408 ఆటగాళ్లను ఎంపిక చేశారు. ఈ వేలంలో ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు రాయలసీమ కింగ్స్, కోస్టల్ రైడర్స్, కెవిఆర్ ఉత్తరాంధ్ర లయన్స్, మార్లిన్ గోదావరి టైటన్స్, బెజవాడ టైగర్స్, వైజాగ్ వారియర్స్ గ్రూపులకు చెందిన ఆరుగురు మిగతా 2లో

### టిక్కెట్ లేని ప్రయాణికుల నుంచి
## రూ.2.8 కోట్లు పెనాల్టీ

**ఏప్రిల్‌లో రికార్డు స్థాయిలో వసూళ్లు చేసిన వాల్తేరు రైల్వే**



**విశాఖపట్నం, మే 16, మేజర్‌న్యూస్ :** రైళ్లలో టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారి నుంచి పెద్ద ఎత్తున పెనాల్టీలను వాల్తేరు రైల్వే కమర్షియల్ అధికారులు వసూలు చేశారు. ఇటీవల కాలంలో ఎన్నికల హడావిడి నేపథ్యంలో రైళ్లలో టికెట్ లేకుండానే ప్రయాణించే వారి సంఖ్య గణనీయంగా పెరిగిందన్న సమాచారంతో వాల్తేరు రైల్వే అధికారులు అప్రమత్తమయ్యారు. ఆ మేరకు ఏయే మార్గాల్లో ఇలాంటి ప్రయాణీకులు ఉంటారో గుర్తించిన అధికారులు ఆ మేరకు పక్కా మిగతా 2లో

# ఎన్నికల వేళ ప్రభుత్వ భూమి కబ్జా

**- స్పందించిన జీవీఎంసీ, రెవెన్యూ అధికారులు**

**-నిర్మాణాల్ని కూల్చేందుకు వెళ్లిన జీవీఎంసీ అధికారులకు బెదిరింపులు**

'సూర్య' కథనానికి స్పందన





**గాజువాక, మే 16, మేజర్ న్యూస్:** ఎన్నికల వేళ వారికి కలిసి వచ్చింది దానికి తోడు గాజువాక తాసిల్దార్ కార్యాలయం లో విధులు నిర్వహిస్తున్న వీఆర్వో అండ మరింత ఉండడంతో భూ కబ్జాదారులు రెచ్చిపోయి ప్రభుత్వ భూమిని కబ్జా చేశారనీ నేటి దినపత్రిక సూర్య లో ప్రచురించిన వార్తకు జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులు ,రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ భూమిని భూకబ్జాదారుల నుంచి రక్షించారు. జీవీఎంసీ 88 వ వార్డు దువ్వాడ లోనిగాంధీనగర్ సర్వే నంబర్ 107 గెడ్డను ప్రభుత్వ భూమిని కబ్జా చేశారు. అదే ప్రాంతంలో సంధ్యా నగర్ ఆర్చ్ దగ్గర ఉన్న సర్వేనెంబర్ 140/5 ప్రభుత్వ స్థలంలో భూ కబ్జాదారులు కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారు. ఈ భూకబ్జాలకు గాజువాక తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న రెవెన్యూ వీఆర్వో అధికారి సహకారంతోనే జరుగు తున్నట్టు పలువురు వాపో తున్నారనీ ప్రచురించిన వార్తకు ఇటు జీవీఎంసీ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి గాజువాక జోనల్ కమిషనర్ ను, పట్టణ ప్రణాళిక అధికారులకు ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన కబ్జాదారుల పై తక్షణమే మిగతా 2లో

## ఎన్నికలు ముగిశాయన్న నిర్లక్ష్యం వద్దు

**- విశాఖ రేంజి డీఐజీ విశాల్ గున్ని**




**నరసన్నపేట, మే 16, మేజర్‌న్యూస్ :** ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికలు తరువాత జరిగిన సంఘటనలు, తీసుకోవాల్సిన భద్రత చర్యలపై విశాఖపట్నం రేంజ్ పరిధిలోని విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాల ఎస్పీలు మరియు ఇతర పోలీసు అధికారులతో విశాఖ రేంజ్ డిఐజి విశాల్ గున్ని, ఐపిఎస్ విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో మే 16న సమీక్షా సమావేశం మరియు జూమ్ మీటింగు నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డిఐజి విశాల్ గున్ని, ఐపిఎస్ మాట్లాడుతూ – గత రెండు మాసాలుగా రేంజ్ పరిధిలో పోలీసు అధికారులు, సిబ్బంది చాలా కష్టపడి, ప్రణాళికాబద్ధంగా క్షేత్ర స్థాయిలో సమర్ధవంతంగా పని చేయడం వలన ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో చిన్న చిన్న సంఘటనలు మినహా ఎన్నికలను ప్రశాంతయుతంగా నిర్వహించుకోగలిగామని, అందుకు కృషి చేసిన అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఎన్నికల తరువాత మన ప్రాంతం ప్రశాంతంగా ఉందన్న నిర్లక్ష్యం వద్దని, మరో 15రోజులు ప్రతీ ఒక్కరూ ఇదే స్ఫూర్తి, నిబద్ధతతో పని చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులు ఉన్నాయని, మన ప్రాంతంలో ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా క్షేత్ర స్థాయిలో మరింత సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పోలింగుకు కొద్ది రోజులు ముందు, పోలింగు రోజు, పోలింగు తరువాత గ్రామాల్లోచోటు చేసుకున్న చిన్న చిన్న సంఘటనల పట్ల నిర్లక్ష్యం వద్దని, ఆయా గ్రామాలను అధికారులు పలుమార్లు సందర్శించాలని, గ్రామ పెద్దలు, గ్రామస్థులతో మమేకమై, వారిని వివాదాలకు దూరంగా ఉండాలని, ఒకరితో ఒకరు శాంతియుతంగా మెలగాలని విజ్ఞప్తి చేయాలన్నారు. గ్రామాల్లో చురుకుగా ఉన్న వ్యక్తులను, రాజకీయంగా వివాదాలు సృష్టించే వ్యక్తులను గుర్తించి, వారిని పోలీసు స్టేషనుకు మిగతా 2లో

# విజయనగరం విజేత ఎవరు..?

(మొదటి పేజీ తరువాయి)

చెప్పుకుంటున్నారు. విజయనగరం నియోజకవర్గంలో ఎవరు గెలిచినా ఐదారు వేల ఓట్ల తేడా ఉంటుందని అంచనా వేస్తున్నారు.పోలింగ్ ముగిసిన సమయం నుంచి గెలుపు పై బెట్టింగ్ లు జోరందుకుంటున్నాయి. విజయనగరం నియోజకవర్గంలో రెండు పార్టీలు గెలుపుపై ధీమాతో ఉన్నారు. విజయనగరం ఎమ్మెల్యే గా వైఎస్సార్సీపీ అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి గెలుస్తారో లేక తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పూసపాటి అదితి గజపతి రాజు గెలుస్తారో తెలుయాలంటే జూన్ 4 వరకు ఆగాల్సిందే

# మళ్లీ వైసీపీదే అధికారం

(మొదటి పేజీ తరువాయి)

అమర్నాథ్ చెప్పారు. ఈ ఎన్నికల్లో భారీగా ఓట్లు పోల్ అయిన అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు అమర్నాథ్ సమాధానం చెబుతూ, గడచిన ఐదు సంవత్సరాలలో, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో 85% కుటుంబాలకు మేలు చేసిందని, వారంతా ఇప్పుడు జగన్మోహన్ రెడ్డికి అనుకూలంగా ఓటు వేశారని నమ్ముతున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో 80 నుంచి 85% ఓట్లు పోలయ్యాయని, దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలవడం, మధ్యతరగతి ప్రజలకు, మహిళలకు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల అభ్యున్నతికి కృషి చేయడంతో వారంతా ఈ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ఓటు వేశారని అమర్నాథ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో మరింత మెరుగైన పాలన జగన్మోహన్ రెడ్డి అందిస్తారన్న నమ్మకంతో ప్రజలు వైసిపికి అధిక సంఖ్యలో ఓట్లు వేశారని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలకు అనుగుణంగా మెరుగైన ఫలితాలు సాధిస్తామని అమర్నాథ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజా హితం కోరి ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాలను ప్రజల ఆహ్వానించారని, అందుకే ఇంత పెద్ద ఎత్తున జనం వచ్చి వైసిపికి ఓటు వేశారని ఆయన చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో ఓటర్లు అధిక సంఖ్యలో వచ్చి ఓట్లు వేశారని, వారికి అందిన సంక్షేమ ఫలాలను దృష్టిలో పెట్టుకుని మళ్లీ జగన్మోహన్ రెడ్డిని అధికారంలోకి తీసుకురావాలన్న లక్ష్యంతో జనం ఓటు వేయడానికి బారులు తీరానని ఆయన చెప్పారు.ఇది ఇలా ఉండగా కేంద్రంలో విజయానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ ఏ పార్టీకి రాదని, అందువలన అత్యధికంగా ఎంపీలను గెలుచుకుంటున్న వైసీపీ ఎంపీల మద్దతు అవసరం ఆయా పార్టీలకు ఉంటుందని అమర్నాథ్ తెలియజేశారు. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు, రాష్ట్ర ప్రయోజనాలను ముడిపెట్టి, ఆయా పార్టీలకు మద్దతు ఇస్తామని అమర్నాథ్ తెలియజేశారు. కేంద్రంలో ఏ పార్టీకైనా వైసిపి ఎంపీల అవసరం కచ్చితంగా ఉంటుందని అమర్నాథ్ స్పష్టం చేశారు.

# కౌంటింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వివిధ అంశాలపై ఆయన చర్చించారు. పోలింగ్ అనంతరం ఆయా స్ట్రాంగ్ రూమ్‌లకు ఈవీఎంల తరలింపు, ఇతర సాంకేతిక ప్రక్రియల పూర్తి, ఇతర అంశాల గురించి ఆయా ఆర్వోలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జిల్లాలో చేపట్టిన చర్యలు సంతృప్తికరంగా సాగాయని, అందరూ సమష్టి కృషితో సేవలందించారని పేర్కొన్నారు. ఇదే ఒరవడిని కౌంటింగ్ ప్రక్రియలో కూడా కొనసాగించాలని సూచించారు. ఈవీఎంల భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతాపరమైన ఏర్పాట్లపై రోజువారీ సమీక్షించుకోవాలని ఆయా ఆర్వోలకు చెప్పారు. ప్రతి రోజూ స్ట్రాంగ్ రూమ్‌లను చూసిరావాలన్నారు. పోటీ చేసిన అభ్యర్థులతో రోజూ సంప్రదించాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోస్టల్ బ్యాలెట్లను కూడా నిర్ణీత సమయంలో స్ట్రాంగ్ రూమ్‌లకు చేరవేయాలని, భద్రతాపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఇతర జిల్లాలకు చెందిన పోస్టల్ బ్యాలెట్లను వేరు చేసి తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియ నాటికి ఎలాంటి సాంకేతిక అంశాలు పెండింగ్లో లేకుండా చూసుకోవాలని, అన్ని రకాలు సంసిద్ధంగా ఉండాలని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియను సజావుగా, విజయవంతంగా నిర్వహించేందుకు గాను ఆయా అధికారులకు, సిబ్బందికి శిక్షణా శిబిరాలను నిర్వహించాలని, అన్ని అంశాలపై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. అందరూ సమన్వయం వహించి ఫలితాల వెల్లడిలో ఎలాంటి గందరగోళ పరిస్థితులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సరిపడా సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని, ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలని చెప్పారు.సమావేశంలో ఎంసీసీ నోడల్ అధికారి సీఎం సాయికాంత్ వర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆయా నియోజకవర్గాల ఆర్వోలు, ఏఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎల్ వేలంలో నితీష్ కుమార్‌రెడ్డి రికార్డ్

(మొదటి పేజీ తరువాయి)

ఫ్రాంచైజర్లు పోటీ పడ్డారు. అంతకుముందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఏపీఎల్ ద్వారా ఆంధ్ర క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి తీసుకురావడవే మా లక్ష్యం అని అన్నారు. జూన్ 30 నుంచి జులై 13వ తేదీ వరకు ఏపీఎల్ సీజన్ - 3 నిర్వహించనున్నామన్నారు. మొత్తం 19 మ్యాచ్‌లలో కడపలో 7 , వైజాగ్‌లో 12 మ్యాచ్‌లు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఏసీఏ అధ్యక్షులు పి. శరత్ చంద్రారెడ్డి నాయకత్వంలో ఇప్పటి వరకు ఏపీఎల్ 1, 2 సీజన్లు దిగ్విజయంగా నిర్వహించామని చెప్పారు. ఐపీఎల్ మ్యాచ్ తరహాలోనే ఏపీఎల్‌ను నిర్వహించనున్నామని వెల్లడించారు గతంలో ఏపీఎల్‌లో ఆడిన కె.ఎస్.భరత్, ఎన్.నితీష్ కుమార్ రెడ్డి, రిక్కీ భుయ్, షేక్ రషీద్, పృథ్వీరాజ్, హరి శంకర్ రెడ్డి, అదేవిధంగా విమెన్ లీగ్ నుంచి

స్నేహ దీప్తి, షబ్నం తదితరులంతా ఐపీఎల్‌కి ప్రాతినిధ్యం వహించిన వారేనని గుర్తు చేశారు.

ఆరు టీమ్‌లు.. 120 మంది క్రీడాకారులు..

ఏపిఎల్ లో రాయలసీమ కింగ్స్, కోస్టల్ రైడర్స్, కేవీఆర్ ఉత్తరాంధ్ర లయన్స్, మార్లిన్ గోదావరి టైటాన్స్, బెజవాడ టైగర్స్, వైజాగ్ వారియర్స్ టీం లు పాల్గొంటాయి. ఆరు టీమ్ ల్లో 120 మంది క్రీడాకారులు ఉంటారు.

ఏపీఎల్ రైజింగ్ స్టార్స్‌తో ఏడుగురికి అవకాశం..

ప్రతిభ కలిగి గుర్తింపులేని క్రికెటర్లకు రైజింగ్ స్టార్స్ పేరుతో ఇటీవల ఒక చక్కటి వేదిక కల్పించామని గోపీనాధ రెడ్డి చెప్పారు. దీంతో ఏసీఏ విడుదల చేసిన వేలం అర్హత జాబితాలో లేని దాదాపు వెయ్యి మంది ఆటగాళ్లకు ట్రయల్స్ నిర్వహించి ప్రతిభ చూపిన ఏడుగురికి ఏపీఎల్ వేలంలో స్థానం కల్పించామన్నారు. ఏపీఎల్ సీజన్ - 3 మ్యాచ్‌లను స్టార్ స్పోర్ట్ తెలుగు, స్టార్ స్పోర్ట్స్ ఫస్ట్ లో ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని వెల్లడించారు. వీటి ద్వారా దాదాపు 30 లక్షల మంది మ్యాచ్‌లను వీక్షిస్తారని అంచనా వేశామని, క్రికెట్ క్రీడాకారుల పూర్తి సమాచారాన్ని నిక్షిప్తం చేసేందుకు వీలుగా ఈ సారి సరికొత్త సాఫ్ట్ వేర్ ను వినియోగిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ కోశాధికారి ఏ.వి. చలం, ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్లు జితేంద్రనాథ్ శర్మ, ఆస్కర్ వినోద్ కుమార్, ఆక్షన్ అధికారి నవనీత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టికెట్ లేని ప్రయాణీకుల నుంచి

# రూ. 2.8 కోట్లు పెనాల్టీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రణాళికతో దాడులు చేపట్టారు. ఏప్రిల్ మాసంలోనే దాదాపు 47837 డ్రైవ్‌లను నిర్వహించి రూ. 2.8 కోట్లు ఛార్జీలు, పెనాల్టీల రూపంలో వసూలు చేశారు. గతంలో ఇంత భారీ మొత్తాన్ని వసూలు చేసిన దాఖలాలు లేకపోవడంతో వాల్తేరు రైల్వే అధికారులు రికార్డు సృష్టించినట్టు ఉన్నతాధికారుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. వాల్తేర్ డివిజన్ యొక్క వాణిజ్య విభాగం ఏప్రిల్ నెలలో విశేషమైన విజయాన్ని నమోదు చేసింది. టిక్కెట్ తనిఖీ సిబ్బంది అసాధారణమైన నిబద్ధత, సామర్థ్యాన్ని ప్రదర్శించి పనితీరులో కొత్త ప్రమాణాన్ని నెలకొల్పారు. డివిజన్‌లోని టిక్కెట్ చెకింగ్ సిబ్బంది 47,837 డ్రైవ్‌లను ఆకట్టుకునేలా చేసి ఫలితంగా రూ. 2.8 కోట్ల టొర్డ్ ఛార్జీలు మరియు పెనాల్టీలు వసూలు చేయడంతో ఈ అత్యుత్తమ విజయం గత రికార్డులన్నింటినీ అధిగమించడమే కాకుండా ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్‌లో అత్యధికంగా నమోదైన పనితీరుగా రికార్డులకెక్కింది. దీంతో టిక్కెట్ చెకింగ్ సిబ్బంది ప్రదర్శించిన నిర్విరామ కృషి, ఖచ్చితమైన ప్రణాళికను వాల్తేర్ డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ ప్రశంసించారు. కమర్షియల్ ఉద్యోగుల అచంచలమైన నిబద్ధత ఈ చారిత్రాత్మక సాధనకు గణనీయంగా దోహదపడిందని ఆయన కొనియాడారు.

# ఏపీలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలైతే సామాన్యులపై దుష్ప్రభావం.

**- భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు జె.డి లక్ష్మీనారాయణ.**

అనకాపల్లి, మే 16, మేజర్ న్యూస్: చట్టాలు ప్రజలకు మేలు చేసేలా దుర్మార్గులపై ఉక్కుపాదం మోపేలా ఉండాలని జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు జె.డి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. అనకాపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఏపీలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలైతే సామాన్యులపై దుష్ప్రభావం చూపుతాదన్నారు. జ్యుడీషియరీ లేకుండా అధికారం అంతా ఎగ్జిక్యూటివ్ చేతుల్లో పెడితే రాజకీయ నాయకులు ఆడింది ఆట పాడిందే పాటగా ఉంటుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టంలో మార్పులు చేయాల్సి



ఉందన్నారు. దీనికి మేధావులైన న్యాయవాదులు పూనుకోవాలని సూచించారు.



చట్టాన్ని వ్యతిరేకిస్తూ అనకాపల్లి బార్ ఆధ్వర్యంలో 100 రోజులు నిరసన చేపట్టడాన్ని అభినందించారు. అనంతరం ఇటీవల ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని అభినందించారు. అధ్యక్షులు ఎం జె వి ఎన్ కుమార్, సెక్రెటరీ దుర్గారావు, ఉపాధ్యక్షులు రోజా, కోశాధికారి సందీప్, స్పోర్ట్స్ సెక్రటరీ మోహన్, లైబ్రేరియన్ జగపతి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మల్లేష్, రామచంద్రరావు, నరసింహం, తేజ, లీలాలను కండువాతో అభినందించారు. సీనియర్ న్యాయవాదులు రామచంద్రరావు, రమణయ్య, శ్రీనివాస్, రాజశేఖర్ తదితరులు జె డి ను సత్కరించారు.

# ఎన్నికలు ముగిశాయన్న నిర్లక్ష్యం వద్దు

(మొదటి పేజీ తరువాయి)

పిలిచి, కౌన్సిలింగు చేయాలని, క్షేత్ర స్థాయిలో రాజకీయ పార్టీలకు అతీతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులను విశాఖపట్నం రేంజ్ డిఐజి ఆదేశించారు. ఓటు వేసేందుకు ఇతర ప్రాంతాల నుండి స్వగ్రామాలకు వచ్చిన వ్యక్తులు వలన ఏమైనా సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న వారిని గుర్తించి, వారిపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలన్నారు. అదే విధంగా వివాదాలు తలెత్తేందుకు అవకాశం ఉన్న గ్రామాలను గుర్తించి, పోలీసు పికెట్లును ఏర్పాటు చేయాలని, ఆయా గ్రామాల్లో పరిస్థితులను, సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలపాలన్నారు. గ్రామాల్లోకి క్రొత్తగా వచ్చే వ్యక్తులను గుర్తించి, వారు గ్రామానికి ఏ పని మీద వచ్చినది, ఎందుకు వచ్చినది తెలుసుకోవాలని, ఆయా అంశాలను పాయింట్ బుక్కుల్లో నమోదు చేయాలన్నారు. స్థానిక నాయకులు పోలీసు స్టేషనుకు వచ్చే ఫిర్యాదులను తమ రాజకీయ అవసరాలకు వాడుకునే అవకాశం ఉన్నందున, ఏ చిన్న ఫిర్యాదు వచ్చినా, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలన్నారు. ఈ.వి.ఎం.లను భద్రపర్చిన స్ట్రాంగు రూమ్స్ వద్ద మూడంచెల భద్రతను ఇప్పటికే ఏర్పాటు చేసామని, వాటిని నిరంతరం అధికారులు తనిఖీలు చేపట్టి, భద్రతను పర్యవేక్షించాలన్నారు. రాబోయే 15 రోజులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని, ఏ చిన్న సంఘటనను తేలికగా తీసుకోవద్దని, రాజకీయాలకు అతీతంగా పని చేయాలని, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, వివాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న గ్రామాలను, వ్యక్తులను గుర్తించి, ప్రత్యేకంగా నిఘా పెట్టాలని అధికారులను విశాఖపట్నం రేంజ్ డిఐజి విశాల్ గున్ని. ఐపిఎస్ ఆదేశించారు. అనంతరం, ఎన్నికల తరువాత వివిధ పోలీసు స్టేషనుల్లో నమోదైన కేసులను విశాఖ రేంజ్ డిఐజి సమీక్షించి, ఆయా కేసుల దర్యాప్తు ప్రగతిని సమీక్షించి, దర్యాప్తులో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించి, దర్యాప్తులో చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేసారు. జూన్ 4న జరిగే కౌంటింగు నిర్వహించే కేంద్రాల వద్ద కూడా భద్రత ఏర్పాట్లు చేపట్టాలని, వాటిని జిల్లా ఎస్పీలు ముందుగానే సమీక్షించాలని జిల్లా ఎస్పీలను విశాఖపట్నం రేంజ్ డిఐజి శ్రీ విశాల్ గున్ని ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో విజయనగరం జిల్లా ఎస్పీ ఎం. దీపిక , పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీశ్రీ విక్రాంత్ పాటిల్ , శ్రీకాకుళం జిల్లా ఎస్పీ శ్రీమతి జి.ఆర్. రాధిక , అనకాపల్లి జిల్లా ఎస్పీ కే. వి.మురళికృష్ణ , ఎఎస్ఆర్ జిల్లా ఎస్పీ శ్రీ తుహీం సిన్హా, విజయనగరం అదనపు ఎస్పీలు శ్రీమతి అస్మా ఫర్వీన్ , శ్రీకాకుళం అదనపు ఎస్పీ శ్రీమతి ప్రేమ్ కాజల్, పార్వతీపురం మన్యం అదనపు ఎస్పీ ఒ.దిలీప్ కిరణ్, పార్వతీపురం ఎఎస్పీ శ్రీజ సునీల్ షరోన్, ట్రెయినీ ఐపిఎస్ ఎం. జావలి, డిఎస్పీలు పి.శ్రీనివాసరావు, ఆర్.గోవిందరావు, ఎ.ఎస్. చక్రవర్తి, జి. మురళీధర్, జి.వి.కృష్ణారావు, ఎస్.అప్పలరాజు, బి.అప్పారావు, కే.వి. సత్యన్నారాయణ, డి.బాలచంద్రా రెడ్డి, వై.సునీత, జి.నాగేశ్వరరెడ్డి, ట్రైనీ డిఎస్పీలు ఎస్.మహేంద్ర, సిహెచ్. రాజా, పలువురు సిబలు మరియు ఇతర పోలీసు అధికారులు నేరుగాను, జూమ్ మీటింగులో పాల్గొన్నారు.

## గోషా ఆసుపత్రిలో ఉచిత భోజనాలు పంపిణీ




**విశాఖపట్నం, మే 16 మేజర్‌న్యూస్:**ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రిలో పేషంట్ల సహాయకులకు, జగదీశ్వర్ రావు, శైలజ, సాయి కీర్తన చోడవరపు, రీతు రాజ్ కడమటి, రెండు రోజుల వరుసగా ఘోషా హాస్పిటల్ లో ఉచితంగా భోజనాలు, మజ్జిగను పంపిణీ చేశారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, ఇలా నారాయణ సేవలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ అవకాశం కల్పించిన వివేకానంద సంస్థకి అభినందనలు తెలియజేస్తున్నామని వివరించారు. ఘోషా హాస్పిటల్ లో భోజనాలు అందించడానికి దాతలు ముందుకు రావాలని సంస్థ అధ్యక్షులు కోరారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర రావు ,శైలజ దంపతులు, సంస్థ అధ్యక్షులు అప్పారావు , సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికలవేళ ప్రభుత్వ భూమి కబ్జా

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకునే విధంగా ఉత్తర్వులు జారీ చేశారు. ఉన్నతాధికారుల ఉత్తర్వులు మేరకు స్పందించిన గాజువాక జోనల్ కార్యాలయం పట్టణ ప్రణాళిక అధికారులు రెవెన్యూ అధికారుల సహకారంతో ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న నిర్మాణాలను కూల్చివేసి ప్రభుత్వ భూమి ఎవరు కబ్జా చేసినా తక్షణమే స్పందించి నిర్మాణాలను కూల్చివేస్తామని గాజువాక జోనల్ కార్యాలయం పట్టణ ప్రణాళిక అధికారులు తెలిపారు. ప్రభుత్వ భూమిలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టిన తక్షణమే చర్యలు తీసుకొని భూకబ్జాదారులపై కేసులు నమోదు చేస్తామని జీవీఎంసీ, రెవిన్యూ అధికారులు హెచ్చరించారు.

నేటి దినపత్రిక సూర్య లో ప్రచురించిన వార్తకు స్పందించినందుకు జీవీఎంసీ, రెవిన్యూ అధికారులకు స్థానికులు, ప్రజాసంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రభుత్వ భూమి ఎక్కడ కబ్జా జరిగిన కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

నిర్మాణాలు కూల్చడానికి వెళ్లిన అధికారులకు బెదిరింపులు......

ప్రభుత్వ భూమినీ కబ్జా చేసి ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న నిర్మాణాలను తొలగించేందుకు వెళ్లిన జీవీఎంసీ, సచివాలయం పట్టణ ప్రణాళిక అధికారులను స్థానికులు, కబ్జాదారులు బెదిరిస్తూ నిర్మాణాలను తొలగించవద్దని వాగ్వి వాదానికి దిగారు. తమ విధులను నిర్వర్తించకుండా అడ్డుకునే వారిపై జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకుంటామని చెప్పడంతో భూ కబ్జాదారులు జీవీఎంసీ అధికారులతో ఘర్షణకు దిగడంతో ఆ ప్రాంతం ఘర్షణ వాతావరణం నెలకొంది. కొంత సమయం తర్వాత జీవీఎంసీ అధికారులు తమ విధులను నిర్వర్తించి ప్రభుత్వ భూములు నిర్మిస్తున్న నిర్మాణాలను కూలగొట్టారు.

## సంజీవని నిధి ద్వారా

## కిడ్నీ బాధితుడికి రూ.లక్ష ఆర్థిక సాయం



విశాఖపట్నం, మే 16 : పెదగంట్యాడ మండల పరిధిలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వై. సందీప్ కు సంజీవని నిధి (డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్) ద్వారా రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున ఆదేశాల మేరకు విశాఖపట్టణం రెవెన్యూ డివిజన్ అధికారి డి. హుస్సేన్ సాహెబ్ గురువారం సందీప్ ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు. మందులు కొనుగోలు, ఇతర వైద్య ఖర్చుల నిమిత్తం సందీప్ కు ఆర్థిక సహాయం సమకూర్చినట్లు ఆర్డీవో తెలిపారు. ఏపీ రెవెన్యూ జిల్లా అసోసియేషన్ తరఫున అధ్యక్షులు ఎస్.ఎ. త్రినాథరావు జిల్లా కలెక్టర్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ

దేవరాపల్లి, మే 16 మేజర్ న్యూస్ : జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా దేవరాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్‌వనజ ఆధ్వర్యంలో గురువారం సమాజ భాగస్వామ్యం డెంగ్యూవ్యాధిని నివారిద్దాం నినాదంతో అవగాహన ర్యాలీ నిర్విహించారు.ఈ సందర్భంగా డాక్టరు వనజ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధికికారణమైన దోమలు మంచినీరు నిల్వ ఉన్నచోట గుడ్లుపెట్టి అభివృద్ధిచెందుతాయని, అవి పెరగకుండా అందరూ ఫ్రైడే డ్రైడే పాటించాలనిసూచించారు. వారంలో ఒకరోజు శుక్రవారం ఇంట్లోని అన్ని మంచినీటిపాత్రలను ఖాళీచేయాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనిసూచించారు. దోమ కుట్టకుండా జాగ్రత్తలు దోమతెరలు వాడుట, ఇంట్లో పొగ పెట్టి దోమలను తరిమివేయుట చేయాలన్నారు. జ్వరం వచ్చినచో రక్తపరీక్షలు చేసుకుని, చికిత్సలు తీసుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ పుష్పరాజ్, హెచ్ వి లక్ష్మి, దేవరాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.



# వాకపల్లి వైద్యశిబిరం

**- 52 మందికి వైద్య పరీక్షలు**




దేవరాపల్లి, మె 16 మెజర్ న్యూస్ : మండలంలోని వాకపల్లి గ్రామంలోని షిర్డి సాయిబాబా మందిర ఆవరణలో గురువారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. వాకపల్లితో పాటు చీడిపల్లి తదితర గ్రామాలకు చెందిన 52 మందికి చోడవరంకి చెందిన డాక్టర్ వాసు వైద్యసేవలందించారు. వచ్చిన రోగులకు వైద్య పరీక్షలఅనంతరం ఉచిత మందుల్నిఅందజేశారు. ఈ వైద్యశిబిరం నిర్వహణకు సాయిబాబా ఆలయ వ్యవస్థాపకులు మల్లవరపు జగన్నాథరావు సహకారం అందించారు.

## వైసీపీ దాడిలో గాయపడిన వారిని పరామర్శించిన గండి బాబ్జి .



**విశాఖపట్నం, మే 16 మేజర్‌న్యూస్:**వైసీపీ దాడులు అవివేక చర్య అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి పేర్కొన్నారు సార్వత్రిక ఎన్నికలలో జి వి ఎం సి 49 వ వార్డు పరిధి బర్మా క్యాంపు ప్రాంతానికి చెందిన సుంకర ధనలక్ష్మి , సుంకర నూక రత్నం , మనికంఠ , రమ్య టిడిపి కూటమికి ఓటు వేశారని ఉత్తర నియోజకవర్గం వైసిపి అభ్యర్థి ప్రోత్సాహంతో వారిపై దాడి చేశారు దాడిలో గాయపడిన వారిని గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి రాష్ట్ర టి ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షుడు ఎం ప్రణవ్ గోపాల్ బర్మా క్యాంపులో వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా గండి బాబ్జి మాట్లాడుతూ గాయపడిన వారికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని అన్నారు. వారు కోలుకునే వరకు తెలుగుదేశం పార్టీ కూటమి లోక్ సభ అభ్యర్థి గీతం విద్యాసంస్థల చైర్మన్ ఎం శ్రీ భరత్ వైద్యం ఖర్చులు భరిస్తారని చెప్పారు . వైసిపి ఓడిపోతుందని భరించలేక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పై రాష్ట్ర వ్యాప్తంగా దాడులు చేస్తున్నారని అన్నారు అధికారం లోకి వచ్చిన తర్వాత అన్ని లెక్కలు తేలుస్తామని చెప్పారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి దాడులు చేయడం అవివేకం అని పేర్కొన్నారు.

## టిడిపి పార్టీ మాజీ అధ్యక్షులు చిట్టి వెంకట నరసయ్య కు గంటా సహాయం

తగరపువలస, మే 16, మేజర్ న్యూస్ : అన్నగారు వీరాభి మాని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భీమిలి మున్సిపాల్ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు చిట్టి వెంకట నరసయ్య 1994 నుండి2003 తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా పని చేశారు. పార్టీ కష్టకాలంలో ఉండేటప్పుడు తన వ్యాపారాన్ని ఆస్తుల్ని కూడా లెక్కచేయకుండా పార్టీ కోసం తన సొంత డబ్బును ఖర్చుపెట్టి తెలుగుదేశం పార్టీని తన భుజస్కందాలపై వేసుకున్నారు. ఈరోజు ఉండడానికి కూడా సొంత ఇల్లు కూడా లేదు. ఆరోగ్య పరిస్థితి కూడా బాగోలేదు. ఆర్థిక పరిస్థితి బాగోలేదు ఆ విషయం తెలుసుకున్న జీవీఎంసీ ఫస్ట్ వార్డ్ అధ్యక్షులు సూరిబాబు భీమిలి నియోజకవర్గం అభ్యర్థి గంటా శ్రీనివాసరావు తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి చాలా బాధపడి తక్షణ సహాయంగా జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ తరపున 50 వేల రూపాయలు సహాయం చేశారు. రానున్న కాలంలో ఆయనకే అవసరం వచ్చినా ఆదుకుంటామని గంటా శ్రీనివాసరావు మాటగా తెలుగుదేశం పార్టీ నాయకులు వారి కుటుంబానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మద్దిల దేవులు, చిలక నర్సింగరావు, నరవరామారావు, గరే



చంద్రమౌళి, దొంతల పైడ్రాజు, బాలకృష్ణ, దండి చంటి, దొంతల సూర్య, గరే సదానంద, పిల్ల రాజేష్, గిడుతూరి శ్రీనివాసరావు, సాయిబాబు, పొట్నూరి శ్రీను, కంచి మని గురు నాయుడు, జగ్గు పిల్లి ఎల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## బయో అగ్రీ ఇన్పుట్స్ ఇనెరా

## బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంఎస్ ధోని




విశాఖపట్నం:- వ్యవసాయ జీవశాస్త్రాలను అభివృద్ధి చేస్తున్న సుదీర్ఘ అనుభవం గల ఆర్ అండ్ డి బయోసైన్స్ సంస్థ ఇనెరాఎంఎస్ ధోనిని తమ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించింది. ఈ భాగస్వామ్యంలో భాగంగా, ధోని ప్రజలలో సుస్థిరమైన వ్యవసాయ బయో ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయ పరివర్తనకు మద్దతును అందిస్తారని ఇనెరా ఫౌండర్ ఆగమ్ ఖరే అన్నారు. రసాయన రహిత వ్యవసాయం సాదించడం ఇనెరా ఉత్పతులు యొక్క లక్ష్యం , ఇనెరా తో ఈ మార్పు కోసం పనిచేస్తున్నందుకు గర్వపడుతున్నామన్నారు. వ్యవసాయం ఎల్లప్పుడూ నా మనసుకు దగ్గరగా ఉంటుంది మరియు ఇనెరా అందించే గొప్ప పనితీరు గల ఉత్పత్తులను ఉపయోగించి ప్రగతిశీల వ్యవసాయ పద్ధతులను అవలంబించేలా నేను లక్షలాది మంది రైతులకు స్ఫూర్తినిచ్చేందుకు ఎదురు చూస్తున్నామన్నారు.వ్యవసాయంలో రసాయనిక ఉత్పత్తులకు సుస్థిర ప్రత్యామ్నాయాలుగా వ్యవసాయ జీవశాస్త్రాలు ప్రపంచవ్యాప్తంగా పట్టు సాధిస్తున్నాయనీ, కఠినమైన పర్యావరణ నిబంధనలు సేంద్రియ ఉత్పత్తులకు పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్ కారణంగా, ఉత్తర అమెరికా ఐరోపా వంటి ప్రాంతాలు వీటిని అమలుచేస్తూ ఆసియా-పసిఫిక్ లాటిన్ అమెరికాలో గణనీయమైన వృద్ధిని సాధిస్తున్నాయన్నారు.ఇటీవల భారత ప్రభుత్వం చేపట్టిన పరంపరాగత్ కృషి వికాస్ యోజన (పీకే వీ వై) వంటి విధాన కార్యక్రమాలు బయో ఇన్‌పుట్‌లను ప్రోత్సహించడం వాటిని ఉపయోగించడానికి రైతులకు ఆర్థిక సహాయాన్ని అందించడం లక్ష్యంగా నిర్దేశించుకున్నాయనీ చెప్పారు

# విశాఖలో చెవిరెడ్డి స్కామ్ వెయ్యి కోట్లు

### ఋషికొండలో తవ్విన వందల కోట్ల గ్రావెల్ పోర్టుకు అమ్మకం
### పెందుర్తి గుర్రంపాలెం లో ఎ.పి.ఐ.ఐ.సి చెందిన 200 ఎకరాల్లో అక్రమ మైనింగ్
### మధురవాడ బక్కన్నపాలెంలో 208 కోట్ల అక్రమ టీడీఆర్
### జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్



విశాఖపట్నం,మే 16:-నిత్యం దైవ నామస్మరంలో ఉన్నట్లు కనిపించే వైసీపీ శాసనసభ్యుడు,ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కోటరీలో ముఖ్యుడు అయిన చంద్రగిరి ఎం ఎల్ ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనకు ఏమాత్రం సంబంధం లేని విశాఖకు వేయి కోట్ల రూపాయలకు పైగా పంగనామాలు పెట్టారు. క్రైస్తవుడైన ముఖ్యమంత్రి వైయస్ జగన్ ను హిందువులు వ్యతిరేకించకుండా ఆయన ఇంట్లో గోశాల ఏర్పాటు చేసి పదేపదే ఆలయ సెట్లు నిర్మించి ఆ పలుకుబడితో విశాఖలో భారీ స్కాములు చేసేశారు.

**ఋషికొండ విధ్వంసకారుడు,వ్యాపారి ఆయనే**

బినామీలతో ఋషికొండను విధ్వంసం చేయించిన చెవిరెడ్డి భాస్కర రెడ్డి వేల లారీల గ్రావెల్ తో వందల కోట్లు సంపాదించారు. ఋషికొండను తవ్వగా వచ్చిన గ్రావెల్ రాళ్లను నిబంధనలకు విరుద్ధంగా సముద్రం ఒడ్డున సి ఆర్ జెడ్ ప్రాంతంలో డంపు చేయించిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అక్కడి ఎర్ర మట్టిని మాత్రం విశాఖ పోర్టుకు తరలించి భారీగా లబ్ధి పొందారు.గంగవరం పోర్టు అధినేత ముఖ్యమంత్రి జగన్ కి సన్నిహితులు కావడం, స్వయంగా కారు చౌకుగా పోర్ట్ లోని విక్రయించడానికి చెవిరెడ్డి సొమ్ము చేసుకొని మట్టి కాంట్రాక్ట్ తెచ్చుకున్నారు. ఆ కారణంగానే ఋషికొండపై అవసరం లేని చోట, నిర్మాణాలు లేని చోట కూడా లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వి అమ్ముకున్నారు. విశాఖ పోర్ట్ ట్రస్ట్ లో ఆదాని నిర్మిస్తున్న బెర్త్ లు అవసరాల కోసం వందల కోట్ల విలువైన ఈ మట్టిని తరలించి అమ్ముకొని సొమ్ముచేసుకున్నారు.

**పెందుర్తి గుర్రంపాలెంలో భారీ స్కాం**

తనకు ఏమాత్రం సంబంధం లేని పెందుర్తి నియోజకవర్గం గుర్రంపాలెంలో 200 ఎకరాల్లో క్వారియింగ్ చేసి వందల కోట్లు సంపాదించారు. ప్రభుత్వం పరిశ్రమలుకని కేటాయించిన ఈ భూమిలో చాలా తెలివిగా మైనింగ్ చేశారు. ఈ ప్రాంతం లో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం కాదని ప్రభుత్వ అధికారులతోనే సర్టిఫై చేయించి తన మైనింగ్ అవసరాలకు వాడుకున్నారు. కేవలం మైనింగ్ చేసేందుకే ఈ భూమిని పరిశ్రమలకు పనికి రాదని పలుకుబడితో సర్టిఫై చేయించారు. ప్రస్తుత పర్యాటక శాఖ మంత్రి రోజా ఏపీఐఐసీ చైర్మన్గా ఉండగా ఈ భూములకు నాట్ ఫిట్ ఫర్ ఇండస్ట్రీస్ అనే సర్టిఫికెట్ మంజూరు చేయించి దాని ఆధారంగా ఆ భూముల్లో మైనింగ్ చేసి సొమ్ము చేసుకున్నారు.

**బక్కన్నపాలెం లో రెండు వందల కోట్ల టిడిఆర్**

ఆంధ్ర ,తెలంగాణల్లో తాను చేస్తున్న సర్వేలకు డబ్బు కావాలంటూ మధురవాడ సమీపంలోని బక్కన్నపాలెం సర్వే నెంబర్ 2 లొ 208 కోట్ల టిడిఆర్ బాండ్లను తాడేపల్లి ప్యాలెస్ ఒత్తిడితో దక్కించుకున్నారు.నిబంధనలకు విరుద్ధంగా మహావిశాఖ నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు కేవలం చెవిరెడ్డికి లబ్ధి చేకూర్చేందుకు టి.డి.ఆర్ బాండ్లు మంజూరు చేశారు. ఇది అక్రమమంటూ ఫిర్యాదుల వెళ్లినా, తమకూ తెలిసినా తాడేపల్లి ప్యాలెస్ వత్తిడికి తలొగ్గారు.

**ఫార్మసిటీలో డంపులు**

పరవాడ లోని ఫార్మాసిటీలో పలువురు పారిశ్రామికవేత్తలను బెదిరించి,భయపెట్టి రసాయన వ్యర్థాల డంపులను చెవిరెడ్డి స్వాధీనం చేసుకున్నారు. అప్పట్లో ఉత్తరాంధ్ర వైసీపీ ఇన్చార్జిగా పనిచేసిన రాజ్యసభ సభ్యుడు పి. విజయ్ సాయి రెడ్డి ద్వారా ఈ డంపులతో వ్యాపారం చేసుకొంటున్నారు. ఈ కారణంగానే ఫార్మ సిటీలో తరచూ ప్రమాదాలు జరిగినా అధికారులు ధైర్యంగా ఎవరిపైనా చర్యలు తీసుకోలేక పోతున్నారు.

**చెవిరెడ్డి బాటలో ఇంకెందరో..?**

తిరుపతి జిల్లా చంద్రగిరి శాసనసభ్యుడిగా ఉన్న చెవిరెడ్డి విశాఖకు వచ్చి ఐదేళ్లలో 1000 కోట్లకు పైగా వ్యాపారం చేశారంటే ముఖ్యమంత్రి వైయస్ జగన్ పాలనలో దోపిడీ ఎంతగా సాగిందో అర్థం చేసుకోవచ్చు. వైయస్ జగన్ దోపిడి బృందం ఆస్తులను దోచుకుని ప్రకృతి వనరులను ధ్వంసం చేసింది. వీటన్నిటి పైన ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నాం.రానున్న కూటమి ప్రభుత్వంలో వీటన్నింటిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిందిగా కూటమి అధినేతలకు విజ్ఞప్తి చేస్తాం.ఈ సమావేశంలో జనసేన చోడవరం నియోజకవర్గ ఇంచార్జి పి వి స్ న్ రాజు,ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయ కర్త నాగలక్ష్మి చౌదరి,టీడీపీ జోన్ కోఆర్డినేటర్ పోతన్నరెడ్డి,వార్డు అధ్యక్షుడు పోతు వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.

## బియో పరిశ్రమలో తీవ్ర గాయాలు పాలైన కార్మికుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలి సిఐటియూ డిమాండ్.





అచ్యుతాపురం మే 16 మేజర్ న్యూస్..అచ్చుతాపురం ఎస్ ఈ జెడ్ పరిధిలో సింబయో జనరిక్స్ ఫార్మా కంపెనీలో బుధవారం నైట్ షిఫ్ట్ లో విధులు నిర్వహిస్తున్న కాజల్ బౌరీ పశ్చిమ బెంగాల్ చెందిన కార్మికుడు ముఖంపై రసాయనాలు పడి తీవ్ర గాయాలు పాలయ్యాడు గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించి నష్టపరిహారం ఇవ్వాలని సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము డిమాండ్ నిత్యం పరిశ్రమల్లో ఏదో ఒక ప్రమాదం జరుగుతున్నా పరిశ్రమ యాజమాన్యాలు భద్రతా ప్రమాణాలు పాటించడం లేదు పరిశ్రమలు పర్యవేక్షించాల్సిన ఫ్యాక్టరి ఆఫ్ ఇన్స్పెక్టర్, లేబర్ అధికారులు పట్టించుకోవడం లేదు ప్రమాదాలు జరిగే ప్రాంతంలో పనిచేసే కార్మికులకు మెరుగైన సేఫ్టీ పరికరాలు అందిస్తే ఇటువంటి ప్రమాదాలు జరగవు కానీ యాజమాన్యాలు లాభాలే పరమావధిగా కార్మికుల ప్రాణాలను పణంగా పెట్టి కార్మికుల ప్రాణాలతో చేలగాటమాడుతున్నారు . ఇటువంటి ఘటనలు పునారావృతం కాకుండా పరిశ్రమలలో సేఫ్టీ ఆడిట్ నిర్వహించి ఉన్న లోపాలపై అధికారులు పర్యవేక్షణ చేసి కార్మికులకు తగు రక్షణ కల్పించాలని గాయపడిన కార్మికుడికి మెరుగైన వైద్య సేవలు అందించి వలస కార్మిక కుటుంబాన్ని ఆదుకోవాలని భద్రతా ప్రమాణాలు పాటించని ఫార్మ కంపెనీలపై ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు చేపట్టాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది.

### సిఐటియును విడి ఏఐటీయూసీలో చేరిన
## నర్సీపట్నం మున్సిపల్ కార్మికులు
### మున్సిపల్ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక




నర్సీపట్నం అర్బన్ మే 16 మేజర్ న్యూస్,:అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు సిఐటియు వీడి ఏఐటీయూసీ లో చేరారు. మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గణనిశెట్టి ఏసుదాసు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ఏఐటీయూసీ కార్మికుల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేయడం వల్లనే ఈ సంఘంలో చేరామని వారు తెలిపారు. సిపిఐ సీనియర్ నాయకులు పాలపర్తి తాతబ్బాయి సంఘంలో చేరిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కండువాలు కప్పి సంఘంలోకి ఆహ్వానించిన ఏసుదాసు మాట్లాడుతూ నిరంతరం కార్మికుల ప్రయోజనం కోసం పోరాడుతున్నందువలన జిల్లాలోని ఎలమంచిలి నర్సీపట్నంలో ఏఐటీయూసీ లో కార్మికులు తమ హక్కులు సాధించుకోగలరుఏఐటీసీలో చేరిన వారిలో వేమగిరి రాజు, ఆరుగళ్ల లోవరాజు, రవి, అక్కు నాయుడు, దేవుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గనిశెట్టి ఏసుదాసు గౌరవాధ్యక్షునిగానూతన కమిటీని ఎన్నుకొన్నారు.

## ఓటర్లందరూ వైసిపి వైపే...
### విశాఖ జిల్లా విద్యార్థి విభాగం జనరల్ సెక్రటరీ నీలి ఉదయ్...



మర్రిపాలెం, మేజర్ న్యూస్: విశాఖ దక్షిణ నియోజకవర్గంలో వైసిపి విజయం ఖాయమని జిల్లా విద్యార్థి విభాగం జనరల్ సెక్రటరీ, సోషల్ మీడియా కన్వీనర్ నీలి ఉదయ్ అన్నారు. 41 వ వార్డు ప్రచార కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నీలి ఉదయ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గెలుపు కోసం కృషిచేసిన వైయస్సార్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ, పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. విశాఖ దక్షిణ నియోజకవర్గంలో వాసుపల్లి గణేష్ కుమార్ గెలుపు ఖాయమని దీమా వ్యక్తం చేశారు. వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బేలంకి రాజు (సర్పంచ్), పి.సునీల్, వేలంగిని రాజు, మురళి, థామస్, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ విద్యార్థులు సి.బి.ఎస్.
## ఈ. పరీక్షలలో 'పర్ఫెక్ట్ స్కోర్' సాధించారు







భీమునిపట్నం, మే 16, మేజర్ న్యూస్: ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విశాఖపట్నం (ఓ.ఐ.ఎస్.వి.) విద్యార్థులు 10వ మరియు 12వ తరగతులకు సంబంధించిన బోర్డు పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించి అసమానమైన ప్రతిభను కనబరిచారు. ఈ వారం వెబ్సైట్ పోర్టల్లో ఇటీవలి %జదీూజు% పరీక్షల్లో తమ పిల్లల అత్యుత్తమ విద్యా పనితీరును ప్రకటించినప్పుడు తల్లిదండ్రులు సంబరాలు చేసుకున్నారు. 12వ తరగతి చదువుతున్న కోట మేఘన దృఢత్వానికి, నిబద్ధతకు ఒక మంచి ఉదాహరణ. కెమిస్ట్రీలో 100/100 సాధించి ఆమె సహచరులకు మరియు జూనియర్లకు స్ఫూర్తినిచ్చింది మరియు విద్యావిషయక సాధన కోసం కొత్త ప్రమాణాన్ని ఏర్పాటు చేసింది.12వ తరగతిలో అత్యధిక స్కోరర్లు ఎస్ . నిధి – 94శాతం మరియు కె . మేఘన –93.4 శాతం సాధించినారు.10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన వారు మహాలక్ష్మి సహస్రాన్విత. టి , – 93.40శాతం సోహన్ సాహు – 92.80శాతం ప్రతి విద్యార్థి విజయం సాధించి ఉత్తీర్ణత సాధించడంతో ఆనందాన్ని వెదజల్లారు. ఓక్రిడ్జ్ ప్రిన్సిపల్ శైలా భమిడిపాటి, ఓ. ఐ. ఎస్. వి. డైరెక్టర్ అమిత్ కుమార్ జైన్ విద్యార్థుల విజయాలకు ప్రగాఢ సంతోషాన్ని తెలియజేశారు. విద్యార్థులు విద్యాపరంగానే కాకుండా అన్ని రంగాలలో అభివృద్ధి చెందడాన్ని చూసి మేము చాలా సంతోషిస్తున్నాము. ఈ విజయం మా పాఠశాల భవిష్యత్తు నాయకులు మరియు సాధకులను అభివృద్ధి చేయాలనే లక్ష్యాన్ని ధృవీకరిస్తుంది అని పేర్కొన్నారు.

## అయ్యప్ప ధ్యాన మందిరం పక్కనవున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను తొలగించాలని వినతి

భీమునిపట్నం, మే 16, మేజర్ న్యూస్ : భీమిలి సాగర తీరాన కీర్తి శేషులు పెద్దలు బి. బాలసుబ్రహ్మణ్యం గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప దేవాలయం 25 సంవత్సరాల క్రితం నిర్మించడం జరిగింది ఎప్పుడూ ఆధ్యాత్మిక చింతనకు నిలయంగా ఉంది అదేవిధంగా అయ్యప్ప దేవాలయం పక్కన అయ్యప్ప ధ్యాన మందిరం భీమిలి శ్రీ వీరాంజనేయ అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్మించి 365 రోజులు కూడా దేవాలయంలో మరియు ధ్యాన మందిరం నిత్య పూజలు నిర్వహిస్తామని, అలాగే అయ్యప్ప దీక్షా పరులకు మరియు ఇతర దీక్షా పరులకు అన్నదానం 14 సంవత్సరాలుగా భీమిలి శ్రీ వీరాంజనేయ అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ప్రతి ఏటా సుమారు 45 వేల మందికి అన్నదానం మరియు అయ్యప్ప దీక్ష తీసుకున్న వారు ధ్యాన మందిరం లో 41 రోజుల పాటు పూజా కార్యక్రమాలు నిర్వహించి శబరిమలై యాత్రకు బయలుదేరుతారని అయితే ఎంతో పవిత్రంగా ఉండే అయ్యప్ప దేవాలయం ధ్యాన మందిరం ప్రక్కనే కొన్ని పాస్ట్ ఫుడ్ సెంటర్లు ఏర్పాటు చేసి



వ్యాపారం చెయ్యడం వల్ల ఆధ్యాత్మిక చింతనకు ఆటంకం ఏర్పడుతుంది కావున దయచేసి అయ్యప్ప దేవాలయం ప్రాంగణంలో ఉన్న మాంసాహారం తినుబండారాలను తొలిగించి హిందూ ధర్మం కాపాడవలసిందిగా కోరుతూ భీమిలి జీవీఎంసీ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన భీమిలి శ్రీ వీరాంజనేయ అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు.

## ఈవీఎంల స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**విశాఖపట్నం, మే 16 మేజర్న్యూస్:** ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూములను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ భద్రతాపరమైన చర్యలను పరిశీలించారు. అక్కడ పరిస్థితులను గమనించారు. విధుల నిమిత్తం కేటాయించి అన్ని విభాగాల అధికారులు, పోలీస్ సిబ్బంది విధి నిర్వహణపై ఆరా తీశారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల తలుపులకు వేసిన సీళ్లను నిశితంగా పరిశీలించారు. అధికారులు, పోలీస్ సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఆయన వెంట వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్వోలు, ఇతర అధికారులు ఉన్నారు.

## యువ క్రీడాకారులకు సత్తువ యొక్క ప్రాముఖ్యతపై అవగాహన




విశాఖపట్నం, 16 మే 2024: హౌస్ ఆఫ్ డాబర్ నుండి ఇన్స్టంట్ ఎనర్జీ డ్రింక్ అయిన డాబర్ గ్లూకోజ్ యువ క్రీడా ప్రతిభను ప్రోత్సహించడానికి యువ క్రీడాకారులలో శక్తి సత్తువ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి 'ఎనర్జైజ్ ఇండియా' అనే మెగా క్యాంపెయిన్ను ప్రారంభించినట్లు ప్రకటించింది.

భారతదేశం అంతటా ప్రధాన క్రీడా అకాడమీలు. ప్రచారంలో భాగంగా, డాబర్ గ్లూకోస్ ప్రముఖ వైద్యుడు, నిపుణులతో కూడిన ఎస్టీ సీ ఎస్ఎఐ బాక్సింగ్ అకాడమీ విశాఖపట్నంలో ఎనర్జీ స్టామినా మేనేజ్మెంట్పై ప్రత్యేక అవగాహన సెషన్ను నిర్వహించింది. ఈ సెషన్ అథ్లెట్లు వారి పనితీరును ఆప్టిమైజ్ చేయడానికి వారి పూర్తి సామర్థ్యాన్ని సాధించడంలో సహాయపడటానికి విలువైన అంతర్దృష్టులు వ్యూహాలను అందించింది. డాబర్ ఈ అకాడమీలోని అగ్రశ్రేణి క్రీడాకారులను కూడా సత్కరించింది. ఈ కార్యక్రమంలో డాబర్ ఇండియాకు చెందిన దినేష్ కుమార్, బాక్సింగ్లో ద్రోణాచారి అవార్డు గ్రహీత, ఐ వెంకటేశ్వరరావు, ఉషా నాగిశెట్టి ధ్యాన్చంద్ అవార్డు గ్రహీత (ఇండియన్ రైల్వే), ఎం. దుర్గారావు కోచ్ బాక్సింగ్, దేశసేవా ఫౌండేషన్ కార్యదర్శి అమోల్ హండే, ఎస్టీ సీ ఎస్ఎఐ బాక్సింగ్ అకాడమీ కోచ్లు ఇతర సహచరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యువ అథ్లెట్లలో శక్తి సత్తువ యొక్క ప్రాముఖ్యతను ప్రోత్సహించడానికి వారి సంబంధిత క్రీడలలో రాణించడానికి అవసరమైన శక్తిని అందించడానికి ఎనర్జైజ్ ఇండియా' ప్రచారాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని డాబర్ గ్లూకోజ్ అథ్లెట్లకు ఖచ్చితంగా సరిపోతుందని స్పోర్ట్స్ ఔత్సాహికులు చురుకైన జీవనశైలిని నడిపించే వ్యక్తులు శారీరక శ్రమలో నిమగ్నమైన వ్యక్తులకు తక్షణ శక్తిని అందించేలా రూపొందించబడిందని డాబర్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ హెడ్-హెల్త్ సప్లిమెంట్స్ ప్రశాంత్ అగర్వాల్ చెప్పారు.

## రెల్లిపేట రామాలయ నిర్మాణానికి 50 వేలు విరాళం అందజేసిన గోపిబాబు.




పద్మపద్మనాభం,మే16, మేజర్ న్యూస్: మండలంలో రెడ్డిపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న రెల్లిపేట గ్రామంలో అసంపూర్తిగా నిలిచిపోయిన రామాలయ నిర్మాణంను పూర్తి చేయడానికి గురువారం అనంత పద్మనాభస్వామి సేవా సంస్థ తరుపున సంస్థ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ డి.గోపిబాబు 50 వేల రూపాయలను విరాళంగా గ్రామ పెద్దలకు అందజేశారు. అయితే గత ఐదు సంవత్సరాల క్రితం ఈ రామాలయాన్ని టీటీడీ సంస్థ అసంపూర్తిగా నిర్మించి వదిలేసింది. ఈ మేరకు గ్రామస్థులు గోపిబాబు దృష్టికి తీసుకురాగా ఆయన స్పందించి రామాలయ నిర్మాణం పూర్తి చేయడానికి ఈ విరాళంను అందజేసారు. మూడు నెలలో పూర్తి చేయాలని ఆయన గ్రామస్థులను కోరారు. అలాగే గర్భగుడిలో వేయడానికి గ్రానైట్ ఇస్తారన్నారు. అలాగే అనంతవరం మాజీ ఉప సర్పంచ్ గేదెల చంద్రరావు 20వేలును విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ దామోదరరావు, టీడీపీ మాజీ అధ్యక్షుడు పుప్పాల రమణ, నాయకులు కర్నెడ్డి శ్రీరాములు, అప్పలరాజు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నివారణకు టీకాలు
### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జగదీశ్వరరావు

ఆనందపురం, మే 16 మేజర్ న్యూస్:పెద్దలకు క్షయ వ్యాధి రాకుండా ఉండటానికి అందరూ బీసీజి టీకాలు వేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జగదీశ్వర రావు కోరారు. పెద్దలకు జరిగే క్షయ టీకాల కార్యక్రమం అమలు తీరు పై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి.జగదీశ్వర రావు , టీకాల కార్యక్రమం రాష్ట్ర పరిశీలకులు నిర్మలగౌరీ గురువారం మండలం లో చందక, బోయపాలెం, కణమామలో జరిగిన కార్యక్రమం లను పరిశీలించారు. ఈ సందర్భంగా గా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గురువారం బిసిజీ టీకాల కార్యక్రమం ప్రారంభం అయ్యనదని తెలిపారు. షుగర్ వ్యాధి వున్నవారు, 60 ఏళ్లు నిండిన వారు, బీ ఎం ఐ 18 లోపు వున్న వారు , క్షయవ్యాధి వున్న ఇంట్లో వున్న ఇతర సభ్యులు, పొగ త్రాగే అలవాటు ఉన్నవారు, ఈ క్షయ వ్యాధి టీకాలు వేయించుకోవాలని సూచించారు. రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ నిర్మల గౌరీ మాట్లాడుతూ ఈ టీకాల కార్యక్రమం వల్ల ప్రజలు క్షయ వ్యాధి బారిన పడుకుండ ఉంటారన్నారు. టీకాల కార్యక్రమం ప్రతీ గురువారం జరుగుతుందన్నారు. ఎంపిక చేసిన అందరూ టీకాలు అందేలా



చూడాలని ఆమె అధికారులకు, సిబ్బంది కీ సూచించారు. ఈ కార్య క్రమం లో ఆనందపురం జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ పురేంద్ర్ బాబు, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమావతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు డాక్టర్ ఎం గంగు నాయుడు, షహనాజ్ సాధీయ , సామాజిక ఆరోగ్య అధికారి పి సాంబమూర్తి, జిల్లా కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి నాగ భూషణం , ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణ మోహన్, పార్వతమ్మ, టిబి జిల్లా కేంద్రం కోఆర్డినేటర్ శ్రీనివాస్, టిబి సూపర్వైజర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

## రాబోయేది ప్రజా ప్రభుత్వమే : బండారు



దేవరాపల్లి, మే 16 మేజర్ న్యూస్ : జూన్ 4 తర్వాత అందరూ మెచ్చే ప్రజా ప్రభుత్వమే రాబోతుందని మాడుగుల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. పోలింగ్ అనంతరం నియోజకవర్గ పరిధిలోని దేవరాపల్లి, కె. కోటపాడు, చీడికాడ, మాడుగుల మండలాల్లోని కూటమి శ్రేణులతో సమావేశమై ఓటింగ్ సరళ పై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ ఈనెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు ఆసక్తి చూపించారన్నారు. అందుకు నిదర్శనం మాడుగులలో అత్యధికంగా పోలింగ్ జ రిగిందన్నారు.ఈ ఎన్నికల్లో కూటమి గెలుపు కోసం కృషిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, పార్టీ ఇన్చార్జ్ పివిజి కుమార్, పైలా ప్రసాదరావులతో పాటు నాలుగు మండలాల కూటమి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సైకో పాలనకు స్వస్తి చెప్పారనటానికి పెరిగిన ఓటింగ్ శాతమే నిదర్శనం : పల్లా

### -తన విజయమే లక్ష్యంగా పనిచేసిన కూటమి నేతలకు కృతజ్ఞతలు తెలిపిన పల్లా



గాజువాక, మేజర్ న్యూస్ :ఈనెల 13 న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఓటర్లలో చైతన్యం వెల్లువెత్తిందని కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు.తనను గెలిపించడం కోసం అహర్నిశలు శ్రమించిన తెదేపా,భాజపా,జనసేన నేతలు,వీర మహిళకు,తెలుగు మహిళలు,మహిళా మోర్చా కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. గురువారం నాడు గాజువాక క్లబ్ లో జనసేన పిఏసీ సభ్యుడు కోన తాతారావు,భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావుతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.57 రోజులుగా అలుపెరగకుండా పనిచేసి కూటమి విజయ%శీ% కోసం పడిన శ్రమకు ఫలితం త్వరలోనే రానుందని చెప్పారు.గత ఐదేళ్లుగా రాక్షస పాలనతో జనం నలిగిపోయారని ఆరోపించారు.సంక్షేమం పేరుతో బటన్ నొక్కుతూ పన్నుల పేరుతో సామాన్యుల గొంతు నొక్కిన జగన్మోహన్ రెడ్డికి ఈ ఎన్నికల్లో ప్రజలు వ్యతిరేక ఓటు వేశారని,రానున్న ఫలితాలతో వైసీపీ చాప చుట్టేస్తుందని అన్నారు.రాష్ట్ర పునర్నిర్మాణం కోసం యువత పడిన తాపత్రయం ఎన్నికల్లో కనిపించిందని తెలిపారు.మండుటెండను సైతం లెక్కచేయకుండా క్యూలో నిల్చొని పొద్దుపోయినా సరే ఓటు వేయాలన్న దృఢ సంకల్పం అందరిలో కనిపించింది అని అన్నారు.ఎన్నడూ లేని విధంగా ఈసారి ప్రతి ఒక్కరిలో కసి కొట్టుచ్చినట్టు కనిపించిందన్నారు.ప్రజలు తిరగబడితే ఎలా ఉంటుందో తెనాలిలో జరిగిన ఘటనే రుజువు చేస్తుందన్నారు.ఎన్నికల్లో అక్కడక్కడా చిన్న చిన్న పొరపాట్లు తలెత్తినా వాటిని సరిచేసుకొని అందరిని కలుపుకొని ముందుకు వెళతానని చెప్పారు.జూన్ 4 వ తేదీన ఏపీలో పండగ వాతావరణం నెలకొంటుందని ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు అని అన్నారు.

### ఈ 18న సాయి రవీంద్ర స్కూల్లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

తగరపువలస, మే 16, మేజర్ న్యూస్ : ఈ నెల 18న విశాఖ శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే భీమిలి నీడి వెల్ఫేర్ అసోసియేషన్, వెంపాడ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో తగరపువలస సాయి రవీంద్ర స్కూల్ లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. శనివారం ఉదయం 8 గంటలు నుండి మధ్యాహ్నం 2 వరకు ఈ కార్యక్రమం ఉంటుందని, ఈ శిబిరం లో అన్ని కంటి సమస్యలు కి ఉచితంగా కంటి పరీక్షలు చేయనున్నారు అని, అవసరమైన వారికి కంటి అద్దాలు ఉచితంగా ఇవ్వనున్నారు అని నిర్వాకులు తెలిపారు. కంటి శిబిరం లో ఆపరేషన్ కు ఎంపికైన వారు ఆరోగ్యశ్రీ, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ బుక్, ఫోన్ నెంబర్, రెండు జతలు బట్టలు, క%శీ%చ%శీ%, గ్లాస్ తప్పని సరిగా తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని పరిసర గ్రామ ప్రజలు వినియోగించుకోవాలన్నారు. వివరాలకు వెంపాడ శ్రీనివాస రెడ్డి (8500264289), వాంద్రసి సతీష్ (9885703365), వై పైడిరాజు (7661020762) సంప్రదించాలని కోరారు.

## నేడు 33కె. వి. ఫీడర్ పాతపరదేశి పాలెం, కాపులుప్పాడ ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం

భీమునిపట్నం, మే 16, మేజర్ న్యూస్ : పోలాకి .శ్రీనివాసురావు , ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం , వారి సూచనల మేరకు శుక్రవారం నాడు ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 4:00 గంటల వరకు 33కేవీ పాతపరదేసి పాలెం, బోయపాలెం, కాపులుప్పడ లైన్ లను తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించుట మరియు ఇతర మరమ్మత్తుల నిమిత్తము విద్యుత్ నిలుపుదల చేయబడునని ఏ. ఈ. తెలిపారు.

పాత పరదేసిపాలెం, కాపులుప్పడ, కల్లివానిపాలెం, మంగమరిపేట, తిమ్మాపురం, నగరపాలెం, కాపులదిబ్బడిపాలెం, మొదలైన ప్రాంతాలకు విద్యుత్ నిలుపుదల చేయబడును. కావున వినియోగదారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

## ఘనంగా గౌతు శిరీష జన్మదిన వేడుకలు



శ్రీకాకుళం, మే 16, మేజర్‌న్యూస్: విశాఖ ఏ కాలనీలోని శ్రీకాకుళం నియోజక వర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ కార్యాలయంలో పలాస అభ్యర్థి గౌతు శిరీష జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీ శయన సామాజికవర్గ నేతలు, శిరీష అభిమానుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా గొండు శంకర్ కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్దార్ గౌతు లచ్చన్న, శివాజీ వారసురాలిగా శిరీష సేవలు ప్రశంసనీయమన్నారు. ఎమ్మెల్యే విజయం సాధించడంతో పాటు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. భగవంతుని ఆశీర్వాదంతో మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటూ ఆమెకు గొండు శంకర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### ఎన్నికల వేడి తగ్గి గెలుపు ఓటములపై

## బెట్టింగుల వేడి పెరిగింది

లక్కవరపుకోట, మే 16, మేజర్‌న్యూస్: మండలములో సార్వత్రిక ఎన్నికల వేడి 13 వ తేదీ తో తగ్గి పోయిన మా పార్టీ గెలుస్తుంది అంటే మా పార్టీ గెలుస్తుంది అంటూ కొన్ని చోట్ల కొందరు సఫదాలు చేస్తుంటే మరి కొందరు గెలుపు ఓటముల పై బెట్టింగులకు దిగుతున్నట్లు సమాచారం ఏది ఎలా వున్నా ఈ ఎలక్షన్లో మహిళలు ఓట్లే ఆయాపార్టీ ల గెలుపుకు కీలకం కానున్నాయి 13 న జరిగిన పోలింగ్ లో మండలము లో సైలెంట్ ఓటింగ్ ఎక్కువ జరిగింది అని అ ఓటింగ్ ఎవరికీ అనుకూలంగా జరిగిందో చెప్పలేక పోతున్నట్లు ఆయా పార్టీల నాయకులూ అంటున్నారు మహిళలు ఎక్కువ శాతం వైసీపీ పార్టీ కి ఓటు వేసినట్లు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు ఈ సారి టీడీపీ కి కంచుకోట అనుకున్న ఎల్ కోట మండలం లో ఓటర్ల నాడి అర్థం కాక బెట్టింగులు వేసేందుకు ఎవరు ముందుకు రావడం లేదని ఎక్కడో అక్కడక్కడ చిన్న చితక బెట్టింగులు వేస్తున్నట్లు బోగొట్ట ఏది ఏమైనా ఈ ఎన్నికలను ఇరుపార్టీ లు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం తో రాష్ట్రం మొత్తం ఓటర్లకు డబ్బు మద్యం పంపినీ చేసేందుకు ఆయాపార్టీ ల నేతలు పోటీ పడ్డ సంఘటనలు అనేక చోట్ల కనిపించాయి తనికీలలో దొరికిన డబ్బు మద్యం కూడా దీనికి సాక్ష్యం ఈ ఎన్నికల్లో ఎవరు ఎలా గెలిచినా సామాన్యుడు ఒడి పోకుండా ఉంటే చాలు సామాన్యుడికి మంచి జరిగే లా పరిపాలిస్తే చాలు కదా.

## ప్రతిభ సాధించిన విద్యార్థులుకు అభినందన



వంగర, మే 16, మేజర్‌న్యూస్: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత విద్యను అభ్యసించాలని వంగర ఎస్‌బీఐ బాంచి మేనేజర్ కృష్ణారావు అన్నారు. వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాలలో ఇటీవల విడుదల అయిన 10 వ తరగతి ఫలితాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు వివిద పోటీ పరీక్షలలో ఏపీఆర్‌జేసీ పాలీటెక్నిక్ ప్రవే శ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సం దర్భముగా విద్యార్థులను ఘనంగా సన్మానించి సత్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం అడ్డుకాదని అన్నారు. వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల ప్రిన్సిపల్ బెవర ఈశ్వరరావు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది నేతాజీ చక్రపాణి ఏంటీసీ సభ్యులు కనగల పద్మ విశాలాక్షి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### అశోక్ గజపతి రాజును

## కలిసిన కొండపల్లి శ్రీనివాస్



విజయనగరం కలెక్టరేట్, మే 16, మేజర్‌న్యూస్: గజపతినగరం ఉమ్మడి అభ్యర్థి శ్రీ కొండపల్లి శ్రీనివాస్ విజయనగరం జిల్లా తెలుగుదేశం పెద్దలు శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజుని, విజయనగరం ఉమ్మడి అభ్యర్థి శ్రీ అతిథి గజపతి రాజు ని మర్యాదపూర్వకంగా కలిసి మొన్న జరిగిన ఎన్నికల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు గోపాలరాజు ,కొండపల్లి కొండలరావు ,మాజీ జడ్పీటీసీ సభ్యులు మక్కువ శ్రీధర్ ,బొడ్డు రాము ,సీనియర్ నాయకులు శిరంరెడ్డి రామ్ కుమార్ మరియు నియోజకవర్గంలో వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్నారట

### - రాజుల చెరువు రూపాన్ని కోల్పోయింది
### - అడ్డుకోవడానికి ఏముంది అన్నీ ఆక్రమణలే



నరసన్నపేట, మే 16, మేజర్ న్యూస్: నరసన్నపేట నడిబొడ్డున సువిశాల విస్తీర్ణంతో ఒకనాడు ఆహ్లాదకరంగా ఉన్న రాజుల చెరువు నేడు మురికికూపములా మారి దుర్గంధ భరితముగా ఆక్రమ ణలతో కుషించుకు పోయింది. చెరువు గర్భంలో అక్రమ నిర్మాణా లు పెరిగి ఇష్ట రాజ్యంగా ఎవరికి దొరికినంత వారు ఆక్రమిం చుకుంటూ నిర్మాణాలు చేపట్టి పక్కా భవనాలు నిర్మించారు. దానికిఅందరూ సహ కరించిన వారే ఆక్రమణల పేరిట ఎవరు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న సం ఘట నలు లేనే లేవని చెప్పవచ్చు. ఎన్నో ఆక్రమణలు పెద్దల చేతుల్లోకి మారిపోతే చిన్న లపై జలుము చూపించేందుకు గ్రామపంచాయతీ సిబ్బంది అప్పుడప్పుడు ప్రయ త్నిస్తూ ఉంటారు. అదే కోవలో ఆక్రమణ నిర్వహిస్తున్నారు అంటూ హడావుడి చేసి తరువాత వాటి సంగతే మరిచిన సంఘటనలు అనేకం కనిపిస్తూ ఉంటాయి. నేడు కూడా ఆక్రమణల పేరిట జరుగుతున్న తంతు చూసి సామాన్యులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఉన్నోడికి ఒక న్యాయం లేని వాడికి ఒక న్యాయం అన్న చందాన వ్యవహరిస్తున్నారంటూ వ్యాఖ్యానించిన వారు కోకొల్లలు. నరసన్నపేట పట్టణంలో రాజుల చెరువు అభివృద్ధి చేసి చెరువు చుట్టూరా వాకింగ్క్ ట్రాక్ నిర్మించేందుకు అన్ని చర్యలు చేపడతామని అన్నవారే గాని చేసేవారు ఎవరూ లేరు. ప్రస్తుతం ఆక్రమణలతో తన రూపు కోల్పోయిన చెరువు బాధపడుతుంది. బావి తరాలు వారు భారీ మూల్యం చెల్లిం చుకోవలసిన పరిస్థితులు ఎన్నో రోజుల దూరంలో లేవనే చెప్పాలి. చెరువులను పరిరక్షించుకోవాల్సిన వారే ఆక్రమాల పేరిట ఆక్రమించుకుంటూ ఉంటే వాటిని నిరోధించవలసిన వారు సహకారమందిస్తూ చెరువు రూపాన్ని పూర్తిగా కోల్పోయే టట్టు చేశారు. ఇది క్షమించరాని నేరం. అందరి అవసరాలు తీర్చే చెరువులు పశు పక్ష్యాదు లకు సైతము కాసిన్ని నీరు అందించేవి. చెరువులను పరిరక్షించి ప్రకృతి సమతృ్య లతను కాపాడాలని విజ్ఞప్తుల అనేక ఉన్నాయి. కానీ వాటిని అమలు పరిచే వారే లేరు.

# స్వచ్ఛంద సంస్థల సహకారం మరువలేనిది

### - రెడ్ క్రాస్ చర్మన్ పి. జగన్ మోహన్ రావు
### - అర్ధరాత్రి ఎస్డీపీ అందించిన ఇండియన్ రెడ్ క్రాస్ ప్రతినిధులు
### - ఏ పాజిటివ్ కోసం రాత్రంతా వెతుకులాట



శ్రీకాకుళం, మే 16, మేజర్‌న్యూస్: ప్రాణం విలువ, రక్త ప్రాముఖ్యత ఎంత ముఖ్యమో అర్థమైందని స్వచ్ఛంద సమస్త సభ్యులు తెలిపారు. రాత్రికి రాత్రి రక్తం అవసరమవ్వగా, ఎక్కడా దొరకని వైనం. ఎలా అయితేనేమి స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఒక నిండు ప్రాణాలు కాపాడారు. స్థానిక జేమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న డి.సుశీల వయసు అరవై ఐదు ప్లేటిలెట్స్ కౌంట్ 10 వేలకు పడిపోవటంతో ప్రాణాపాయ స్థితికి వెళ్లారు. కుటుంబ సభ్యులకు ఏం చెయ్యాలో తోచని పరిస్థితుల్లో రెడ్ క్రాస్ ని సంప్రదించగా డోనర్ కోసం అడగని వారు లేరేమో అనిపిస్తుంది. జిల్లాలో ఎన్నో స్వచ్ఛంద సంస్థలున్నాయి. ప్రతీ ఒక్కరినీ సంప్రదిస్తూ అందరి సహకారంతో రాత్రి వంటిగంటకు డోనర్ దొరకడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఉదయం మూడు గంటలకు ఎస్డీపీ అందించి ఆమె ప్రాణాలు కాపాడారు. ఆనందంతో బరువెక్కిన ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ ఇందుకు సహకరించిన స్వచ్ఛంద సంస్థ సభ్యులను అభినందిస్తూ మీ సహకారం మరువలేనివని కొనియాడారు. రాత్రంతా ఎంతో కష్టపడి ఇందులో భాగమైన లైన్స్ బ్లడ్ బ్యాంకు మేనేజర్ కొంతం. సునీల్, ఉర్లం. శివతేజ, సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి గిరిజాల మహాలక్ష్మి, హరికసం, రమేష్, చరణ్, శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్ ఉపాధ్యక్షులు పాలకొండ. ప్రశాంత్, మదర్స్ లవ్ ఫౌండర్ సుప్రజ రౌత్, జిల్ ఫౌండేషన్ జాడ సాయిలతో పాటు రెడ్ క్రాస్ ప్రతినిధి, ఎమెర్జెన్సీ బ్లడ్ సర్వీస్ నంది.ఉమా శంకర్ లను అభినందించారు. అందరూ కలసికట్టుగా ఒక నిండు ప్రాణాన్ని కాపాడకాపాడటం మాటలకందని విషయమని విస్రాంత ఎడ్యుకేషన్ ఆఫీసర్ బలివాడ. మల్లేశ్వర రావు అన్నారు. పేరు పేరునా ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలని సుశీలా కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ బ్లడ్ బ్యాంకు మేనేజర్ కొంతం సునీల్, సామాజిక సేవకులు ఉర్లం. శివతేజ, రెడ్ క్రాస్ టెక్నీషియన్ తోపాటు ప్రతినిధి ఉమా శంకర్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవం..



### - ఈనెల 18 నుంచి 27వ తేదీ అంగరంగ వైభవంగా నిర్వహణ
### - ముస్తాబు అవుతున్న శ్రీ వెంకటేశ్వరఆలయం

నరసన్నపేట, మే 16, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 18వ తేదీ నుండి 27వ తేదీ వరకు బ్రహ్మోత్సవ నిర్వహణ ఏర్పాట్లను ఘనంగా చేస్తున్నారు. పొట్నూరు వంశీయులచే నరసన్నపేట పట్టణంలోని వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించి 150 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఆలయ కమిటీ పూనుకుంది. ప్రతిరోజూ సుప్రభాత సేవ, తిరువారాధన, మంగళ శాసనము, నవ కలశ స్నాపనము, విశేష హోమములు తిరువీధి, హారతి మొదలగు కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు వివిధ వాహన సేవలు 19వ తేదీ హంస వాహన సేవ, 20వ తేదీ శేష వాహన సేవ, 21వ తేదీ అశ్వవాహన సేవ, 22వ తేదీ హనుమంత వాహన సేవ, 23వ తేదీ గరుడ వాహన సేవ, 24వ తేదీ సింహ వాహన సేవ, 25వ తేదీ చంద్రప్రభ వాహన సేవ, 26వ తేదీ గజవాహన సేవ,

27వ తేదీ సూర్యప్రభ వాహన సేవ, పూజా కార్యక్రమాలతో స్వామివారి ఊరేగింపు కార్యక్రమంలో కూడిన కార్యాచరణను ఆలయ ఆస్థాన పురోహితులు బ్రహ్మశ్రీ జోస్యుల సుందర వేణుగోపాల శర్మ, జోష్యుల జగన్నాధ శర్మ, మావుదూరు జగదీష్ బాబు ఆధ్వర్యంలోని రుత్విజులు ఈ కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుచున్నవి. 29వ తేదీ బుధవారం స్వామివారి అన్న సమారాధన కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలలో భక్తులు పాల్గొని, స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ అర్చకులు, బ్రహ్మోత్సవ కమిటీ నిర్వాహకులువిజ్ఞప్తి చేస్తున్నారు.

# ఇచ్చట వాణిజ్య సిలిండర్లు వాడబడవు

### - ఫాస్ట్ ఫుడ్ సెంటర్, హోటల్స్‌లో గృహ సిలిండర్లే - విచ్చలవిడిగా సరఫరా చేస్తున్న గ్యాస్ ఏజెన్సీలు
### - దర్జాగా వినియోగిస్తున్న వ్యాపారులు - తనిఖీలు నిర్వహించని సివిల్ సప్లై, ఫైర్ సేఫ్టీ అధికారులు



నరసన్నపేట, మే 16, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణ పరిధిలోని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటల్స్, రోడ్లపై వ్యాపారాలు నిర్వహించే తినుబండారాల అమ్మకం దారులు దర్జాగా గృహ అవసర సిలిండర్లు ( డొమెస్టిక్ సిలిండర్లు ) వాడుకుంటూ అధిక లాభాలకు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. గృహ అవసరాలకు సరఫరా చేసే సిలిండర్లు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో అందిస్తుంది. వాణిజ్య అవసరాలకు ఉపయోగించేప్రత్యేకంగా రూపొందించి హోటల్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు వాణిజ్య అవసరాలకు నాన్ డొమెస్టిక్ సిలిండర్లు మాత్రమే వాడాలి. కానీ నరసన్నపేట పట్టణంలో అన్ని రకాల వ్యాపారులుకు గ్యాస్ ఏజెన్సీ వారు డొమెస్టిక్ సిలిండర్లను సప్లై చేస్తున్నారు. హోటల్ యజమానులు కూడా వాటినే దర్జాగా వినియోగిస్తూ వ్యాపార కార్యకలాపాలను నిర్వహిస్తూ ఉన్నారు. హోటల్స్ లాడ్జిలలో కనీస ఫైర్ సేఫ్టీ విధానాలను అవలంబించకుండా నాసిరకమైన గ్యాస్ పైపులను, రెగ్యులేటర్లను ఉపయోగించి ఇష్టానుసారం విచ్చలవిడిగా వినియోగిస్తూ ఉన్న రెవెన్యూ,సివిల్ సప్లై, ఫైర్ అధికారులు మాత్రం ఎన్నడూ వీరు జోలికి వెళ్లరు. తనిఖీలు నిర్వహించిన దాఖలాలు లేవు. అనుకోకుండా ఏదైనా పెను ప్రమాదం సంభవిస్తే భారీ ఆస్తి ప్రాణ నష్టాలు సంభవించడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికైనా సదరు అధికారులు పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కనిపించని మడ్డువలస కాల్వ!



వంగర, మే 16, మేజర్‌న్యూస్: మడ్డువలస కాల్వలు పూర్తిగా కనిపించని విధంగా తయారైంది.పూర్తిగా చెట్లు, చేమ,గడ్డి, తుప్పలు డొంకోలతో తదితర వాటితో పూర్తిగా కాల్వ కనిపించనంతగా పూడుకు పోయాయి.ఇది కాల్వ, మెరక పొలమా,పనికి రాని వ్యర్థంగా ఎందుకూ పనికి రాని మెరకా అన్నవిధంగా దర్శన మిస్తుంది.పూర్తిగా నిర్వీర్యం అయి కాల్వ అంతా కనిపించనంతగా ఉంది. ఇదికాల్వా, మెరక గుడ్డి అన్న చందంగా తయారైంది. మొత్తం ఎడమ ప్రధాన కాల్వ కు గతకొన్నేళ్లుగా ఎటువంటి పూడిక తీత పనులు చేపట్టలేదు. మడ్డువలస అదికారులు గతకొన్నే ళ్లుగా పూర్తిగా పట్టించుకోవటం లేదన్న ఆరోపణలున్నాయి. కాల్వ నిండాగడ్డీ, మొక్కలు, చెత్తాచెదారంతో పూర్తిగా నీరు కూడా వెళ్లలేని దుస్థితిలో కాల్వ ఆకారం కోల్పోయింది. ఇలా కాల్వ తయారు కావటానికి కాల్వ నిర్మాణ సమయంలో నాటి ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యం కారణంగా, కాల్వలోపల భాగం అంతాను ఎత్తుపల్లాలుగా నిర్మించటం వల్ల నే ఈ ఎడమ ప్రధాన కాల్వకు పట్టిన గ్రహణంగా చెప్పకతప్పదు. దీనివల్ల ఆయకట్టు పంటపొలాలకు నీరు సకాలంలో, సక్రమంగా సాగునీరు అందక రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మడ్డువలస ఎడమ ప్రధాన కాల్వ సుమారుగా ఐదుకిలోమీటర్ల పొడవున ఉన్నటువంటి ఈ ప్రధాన కాల్వఅంతా పూర్తిగా చెట్లు, గడ్డి,చెత్తాచెదారంతో నిండి పోయింది. ఇందులో ఒక్కమగ్గూరు బౌండరీ వరకూ కాల్వ ఆయకట్టు పంట పొలాలకు కొంత మేర సాగు నీరు అందటానికి కాల్వపూడుకను తొలగిస్తే అవకాశం ఉంటుందే తప్ప,ఓనేఅగ్రహారం, సంగాం గ్రామాలకు సంబందించిన పంట భూములకు కాల్వనుండి నీరు సకాలంలో చేరటం లేదని ఆయకట్టు రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం కాల్వ కిలోమీటరు వరకూ పూర్తిగా దిగువ భాగాన లోతుగా నిర్మించటం వళ్ళను,అంతే కాకుండా కొంత వరకూ కాల్వలోపల ఎత్తు పల్లాలుగా నాడు నిర్మాణ సమయంలో చేపట్టటం వల్లను ఈ కాల్వలో నిత్యం నీరు నిల్వ ఉండటం వల్ల మొత్తం కాల్వ పిచ్చి మొక్కలు, గడ్డి, చెత్తాచెదారం పుట్టటానికి ప్రధాన కారణంగా చెప్పక తప్పదు. నాడు చేసిన ఈ అస్త్య. వ్యస్థ పనులు వల్ల నేడు రైతులు సాగు నీటి కోసం నిత్య అనేక పాట్లు తప్పటం లేదు. నిత్యం నీటితో పూర్తిగా నిండిపోవడంతో నీరు కాల్వ కిందనున్నటువంటిఈ రెండు గ్రామాల ఆయకట్టు భూములకు సకాలంలో సాగు నీరు అందటం లేదని ఆయకట్టు రైతులు ఆ వేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పట్లో కాల్వ నిర్మాణం సమయం లో కాల్వ సక్రమంగా నిర్మాణపనులు సక్రమంగా చేసి ఉంటేనేడు రైతులకు నీటి బాధలు తప్పే వని, ఇలా నిర్మాణం వల్ల ను,అంతే కాకుండా ప్రధాన కాల్వ పూడుక తొలగింపు, కాల్వలో ఎత్తు పల్లాలు లేకుండా చూస్తే రైతులకు ఇలాంటి బాద లుండేవి కావని చెప్పక తప్పదు. ఇలా కాల్వ సరిగా లేనందున నిత్యం మొక్కలు, గడ్డి చెత్తా, చెదారం తో నిండే కనిపిస్తుంది. దీంతో ఆయకట్టు రైతాంగానికి పాట్లు తప్పటం లేదు. కాల్వలో నీరు లేకుండా చేసి, ఈ కాల్వ లోపల భాగం ఎత్తు,పల్లాలు లేకుండా చేస్తే తప్ప రైతులకు ఈ తిప్పలుతప్పవు. ఈ విధంగా చేయాలని, ఆవిధంగాజి పనులు చేపడితే రైతులకు సాగు నీరు కష్టాలు తొలగుతాయని, ఎ డమ ప్రధాన కాల్వఆయకట్టు మగ్గూరు రెండు గ్రామాల, ఓనే అగ్రహారం, సంగాం గ్రామాలకు చెందిన సుమారుగా 1500 ఎకరాల ఆయకట్టు రైతులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.రానున్న గవర్న మెంటులో ప్రజాప్రతినిధులు కల్పించుకొని కాల్వల్లో పూడిక పనులు చేపట్టేటట్లు చూడాలని, కాల్వను ఆవిధంగా తయారు చేస్తే రైతులకు ఎ టువంటి ఇబ్బందులు ఉండవని, ఆవిధంగా చూడాలని నాలుగు గ్రామాల ఆయకట్టు రైతులు కోరుతున్నారు. లేని ఎడల రైతులకు సాగు నీటి కష్టాలుతొలగవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రానున్న కొత్త గవర్న మెంట్ ప్రజాప్రతినిధులు, మడ్డు వలస అధికారులు రైతుల కోసం ఏం చేస్తారో నన్నది వేచి చూడ వలసిందే. అలా చేయని ఎడల రైతుల పాట్లు అభగ వంతునికే ఎరుకగా చెప్పక తప్పదు.కుడి ప్రధాన కాల్వ ఉందంటే కాల్వ కు సిమెంట్ లైనింగ్ పనులు చేయటం వల్ల సాగు నీరు సక్రమంగా ఎటువంటి ఆటంకం లేకుండా ఐదు మండలాల్లో గల సుమారుగా 35 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు ఎటువంటి ఆటంకాలు లేకుండా సరఫరా అవుతుంది. ఎడమ ప్రధాన కాల్వ నుండి మాత్రం ఆయకట్టు పొలాలకు కాల్వ సక్రమంగా లేకపో వటం తో సాగు నీరు సక్రమంగా సరఫరా సకాలంలో కావటం లేదు. ఎడమ ప్రధాన కాల్వకు లైనింగ్ పనులు చేస్తే,రైతులకు సాగునీటి ఇబ్బందులు తొలగుతాయని,ఆవిధంగా చేసి రైతులకు సాగు నీటి కష్టాలు లేకుండా చూడాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.



### హొటల్‌లో తనిఖీలు చేస్తామని

## బెదిరించిన నలుగురు వ్యక్తులు అరెస్టు

విజయనగరం క్రైమ్, మే 16, మేజర్‌న్యూస్: విజయనగరం పట్టణంలోని ఒక హొటల్‌కి వెళ్ళిన నలుగురు యువకులు, తాము ఎఫ్‌సీఐ ఉద్యోగులమని, తమకు డబ్బులు ఇవ్వాలని, లేకుంటే తనిఖీలు చేస్తామని బెదిరింపులకు పాల్పడిన వారిని అరెస్టు చేసినట్లుగా వన్ టౌన్ ఎస్సై హరిబాబు నాయుడు మే 16న తెలిపారు. గరివిడికి చెందిన గొర్లె మహేశ్వరరావు, విశాఖపట్నం మధురవాడకు చెందిన అరసాడ కిరణ్, పార్వతీపురం మన్యం జిల్లా నర్సిపురంకు చెందిన తర్లాడ దయానంద్, తెర్లాం మండలం కొరటాం గ్రామానికి చెందిన లావేటి కామేశ్వరరావు లు ఒక బృందంగా ఏర్పడి, పట్టణంలోని ఒక హొటల్ కి వెళ్లి, తాము ఎఫ్.సి.ఐ ఉద్యోగులమని పరిచయం చేసుకొని, తమకు డబ్బులు ఇవ్వాలని, లేకుంటే హొటల్‌లో తనిఖీలు చేపడతామని బెదిరింపులకు పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న వన్ టౌన్ ఎస్సై హరిబాబు నాయుడు హొటల్ కి వెళ్లి, విచారణ చెయ్యగా, డబ్బులు కోసం ఉద్యోగులుగా అబద్ధం చెప్పామని తెలపడంతో వన్ టౌన్ పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు.

### కుటుంబ సమేతంగా శ్రీవారిని

## దర్శించుకున్న కోళ్ల దంపతులు



లక్కవరపుకోట, మే 16, మేజర్‌న్యూస్: ఎస్ కోట నియోజక వర్గ టిడిపి పార్టీ వుమ్మడి అభ్యర్థిని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తిరుపతి వెంకటేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకి ఎల్లప్పుడూ శ్రీవారి ఆశీస్సులు ఉండ్లాలని కోరుకున్నట్లు ఆమె తెలిపారు రాష్ట్రము అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు తోనే సాధ్యమని అలాగే నా మీద నమ్మకంతో చంద్రబాబు నాయుడు సీట్ ఇచ్చారని మంచి మెజారిటీతో గెలుస్తున్నానని, రాష్ట్రంలో 130 సీట్లతో కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని తెలిపారు.ఆమె ధీమా వ్యక్తం చేసారు తనకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పార్టీ కోసం కష్టపడిన అందరిని తిరుమల వెంకటేస్వరుడి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమము లో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్ కుమార్తెలు అల్లుడు పాల్గొన్నారు.

### ఏడాది శిక్షణలో ఎంతో నేర్చుకున్నా

## మంచి సేవలు అందించే ప్రయత్నం చేస్తా

### : ట్రైనీ సహాయ కలెక్టర్ - జిల్లాలో శిక్షణ పూర్తిచేసుకున్న ట్రైనీ సహాయ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్



విజయనగరం బ్యూరో, మే 16, మేజర్‌న్యూస్: జిల్లాలో గత ఏడాది కాలంలో వివిధ హోదాల్లో పొందిన శిక్షణ ద్వారా ఎన్నో పరిపాలనపరమైన అంశాలను నేర్చుకున్నానని, యీ అనుభవంతో రానున్న రోజుల్లో ప్రజలకు మంచి సేవలు అందించే ప్రయత్నం చేస్తానని జిల్లాలో శిక్షణ పూర్తిచేసుకున్న ట్రైనీ సహాయ కలెక్టర్ బి.సహదిత్ వెంకట త్రివినాగ్ అన్నారు. జిల్లాలో పనిచేసిన కాలంలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణతో పాటు రైలు ప్రమాద దుర్ఘటన, ఇతర విపత్తుల సమయంలో ఏవిధంగా వ్యవహరించాలనే అంశాలను నేర్చుకున్నట్టు చెప్పారు. జిల్లాలో గత ఏడాది మే 25వ తేదీన శిక్షణకోసం చేరానని, నిన్నటితో శిక్షణ పూరయిందన్నారు. జిల్లాలో చీపురుపల్లిలో ఆర్.డి.ఓ.గా, మెంటాడలో తహశీల్దార్‌గా శిక్షణ పొందానని పేర్కొన్నారు. వివిధ హోదాల్లో, వివిధ ప్రభుత్వ శాఖల్లో ఏయే విధులు నిర్వహిస్తారనే అంశాలపై అవగాహన కలిగిందన్నారు. అదేవిధంగా ప్రోటోకాల్ నిర్వహణ అంశాలపై కూడా అవగాహన ఏర్పరచుకున్నట్టు చెప్పారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటర్లను చైతన్యపరిచేందుకు చేపట్టిన స్వీప్ కార్యక్రమాల్లో భాగస్వాములయ్యానని, యీ కార్యక్రమాల ద్వారా జిల్లాలో ప్రస్తుత ఎన్నికల్లో రెండు శాతం మేరకు ఓటింగ్ పెంచగలిగామన్నారు. ఎన్నికల సందర్భంగా తనను జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ మెంబర్‌గా నియమించారని ఎన్నికల్లో మద్యం, డబ్బు పంపిణీని నియంత్రించేందుకు పలు చోట్ల దాడులు నిర్వహించి, మద్యం నిల్వలను స్వాధీనం చేసుకునే దిశగా తమ బృందం పనిచేసిందన్నారు. నెల్లిమర్ల లో వున్న మద్యం డిపో నుంచి మద్యం నిల్వలపై పర్యవేక్షణ చేయడం జరిగింద న్నారు. జిల్లాలో శిక్షణ పొందిన కాలంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్‌లు మయూర్ అశోక్, కార్తీక్‌లు తనకు ఎంతగానో సహకరించి ప్రోత్సహించారని చెప్పారు. విజయనగరం జిల్లాకు రానున్న ఎంతో భవిష్యత్తు వుందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు కార్యకలాపాలు మొదలయ్యాక యీ ప్రాం తంలో ఆర్థిక పరంగా వృద్ధి చెందుతుందన్నారు. మెటలర్జీలో బి.టెక్ పూర్తిచేసిన తనకు తన తండ్రి బి.జయకుమార్ సివిల్ సర్వీసెస్‌లో చేరేందుకు ఎంతగానో స్ఫూర్తినిచ్చారని చెప్పారు. ట్రైనీ సహాయ కలెక్టర్ వచ్చే రెండునెలల కాలంలో కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖలో శిక్షణ చేపట్టేందుకు న్యూఢిల్లీ వెళ్లనున్నారు.

### బొబ్బిలి పోలింగ్

## ఎవరు కొంప ముంచ నుందో

### - ఎన్నడూ లేనివిధంగా ఈ సారి భారీ పోలింగ్ 78.62, శాతం
### - మరి ఇది ఎవరి విజయానికి సంకేతం మో



తెర్లాం, మే 16, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈ నెల 13 న బొబ్బిలి నియోజక వర్గంలో జరిగిన పోలింగ్ అభ్యర్థుల కొంప ముంచ నుందో.. అని ప్రజలు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. బొబ్బిలి నియోజక వర్గ పరిధిలో బొబ్బిలి రామభద్రపురం బాడంగి తె ర్లాం మండలాలు ఉన్నాయి. బొబ్బిలిలో మొత్తం 1.033 778 మంది ఓటర్లు ఉండగా 81, 282 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే రామభద్రపురం మండలం లో మొత్తం ఓటర్లు 38, 371, మంది ఉండగా 32,135 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే బాడంగి మండలం లో మొత్తం 39, 691 మంది ఓటర్లు ఉండగా. 32, ,508 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తె ర్లాం మండలంలో మొత్తం ఓటర్లు 49,792 మంది ఉండగా 39, 850 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 80.34 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించు కోవడం చూస్తే ప్రభుత్వ వ్యతిరేక ఓటా.. అదే రెట్టింపు ఉత్సాహం తో నాయకులు కార్యకర్తలు అభిమానులు విజయం తథ్యం అంటూ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. అయితే రెండు మూడు రోజులు పోలింగ్ ఉన్న సమయంలో వైసిపి నాయకులు కార్యకర్తలు మని పంపిణీ లో సల్ప తప్పిదాల వల్ల ఆపార్టీకి కొద్ది నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా న బట్టి తెలుస్తోందని పలువురు ఊహా గానాల ద్వారా వెల్లడవుతోంది. అయినా విజయం మాదే అంటూ వారిలో కొంత మనో ధైర్యం లేకపోలేదు. ఇటు తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు లలో కూడా తమ ప్రగాఢ విశ్వాసం ప్రకటిస్తూ వారి అంచనాలు వారీ కున్నాయన్న ది. వారి నమ్మకం. ఇక ఎవరి నమ్మకాలు ఎలా ఉన్నా . జూన్ 4 వరకు అందరూ వేచి చూడాల్సిందే..మరి.

# సమాజాన్ని తట్టి నిద్రలేపిన ప్రేమా నువ్వెక్కడ టెలి ఎపిసోడ్

**- సామాజిక అంశంతో యదార్ధంను నేటి సమాజ స్థితిని ప్రస్ఫుటించి ఆవిష్కరించారు**

**- చంద్ర శేఖర్ దర్శకత్వంలో మరిందరి కళా ప్రతిభ వెలుగు చూడాలి**

**- స్టార్ మేకర్ సత్యానంద్**

**- స్టార్ ప్రొడ్యూసర్ కంచర్ల అచ్యుత రావు**

విశాఖపట్నం : సమాజంలో అత్యధిక కుటుంబాలలో బయట పడకుండా నలుగుతున్న వృధ ల మానసిక క్షోభలను 25 నిమషాల్లో దర్శకుడు బి.ఎస్. చంద్ర శేఖర్ ఆవిష్కరించారని స్టార్ మేకర్ సత్యానంద్, స్టార్ ప్రొడ్యూసర్ కంచర్ల అచ్యుత రావు అన్నారు. గౌ శే బా నిర్మాతగా డి. ఎన్.రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ పై కథ స్క్రీన్ ప్లే మాటలు దర్శకత్వం వహించిన చంద్ర శేఖర్ 104వ ప్రాజెక్టు గా ప్రేమా నువ్వెక్కడ స్క్రీనింగ్ విశాఖపట్నం పౌర గ్రంథాలయంలో జరిగింది.నిర్మాత గౌ శే బా నిర్దేశకత్వంలో బాదంగీర్ సాయి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలోవీరు మాట్లాడుతూ మంచి కథాంశంతో మంచి సంభాషణలతో కరుణ - దయార్ద్ర తల మేళవింపుతో ప్రేక్షకుల్ని కదిలించి ఆలోచింప చేసిందని అన్నారు. ఇలాంటి కథాంశాలు మరిన్ని రావాలని, చంద్ర శేఖర్ దర్శకత్వ ప్రతిభ మళ్ళీ మరో సారి ఆవిష్కృతం అయ్యిందన్నారు. కళాకారులూ గొప్ప నట కౌశలంను ప్రదర్శించి మెప్పించారని ప్రశంసించారు.104 సీరియల్స్, ఎపిసోడ్లు, డాక్యుమెంటరీలు దర్శకత్వం వహించిన చంద్ర శేఖర్ దర్శకత్వం లో మరిన్ని ప్రాజెక్టులు రావడానికి అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని అన్నారు. మంచి సీనియర్ జర్నలిస్టుగా అందరికీ తెలిసిన చంద్ర శేఖర్ లోని దర్శకుడు మంచి సినిమాలు తీయాలని ఆకాక్షించారు.జీవీఎంసీ పూర్వ డిప్యూటీ మేయర్ దాడి సత్య నారాయణ మాట్లాడుతూ మంచి కథాశంను తీసుకుని ఆకట్టుకునేలా మలిచిన చంద్ర శేఖర్ దర్శకత్వ ప్రతిభ మరో సారి అందరి ముందుకీ వచ్చిందని అన్నారు. ఇలాంటి మరిన్ని ప్రాజెక్టులతో విశాఖ కళాకారులతో చంద్ర శేఖర్ ఎక్కువ ప్రాజెక్టులు చేసి







విశాఖకు పేరు ప్రఖ్యాతి తేవాలని ఆశించారు. క్రియేటివ్ కామెడీ క్లబ్ వ్యవస్థాపకులు, ప్రముఖ రచయిత, కవి, సామాజిక వేత్త మేడా మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ ఈనాడులో జర్నలిస్ట్ గా చంద్ర శేఖర్ ఉన్నప్పటి నుండి తనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. నిన్నటి జర్నలిస్ట్ నేడు గొప్ప ఇతివృత్తం తో కూడిన సామాజిక అంశంతో టెలి ఎపిసోడ్ తీయడం అభినందనీయం అన్నారు. దర్శకులు యాద కుమార్ మాట్లాడుతూ ప్రేమా నువ్వెక్కడ అద్భుతంగా ఉందని, దర్శకునిగా చంద్ర శేఖర్ మరోసారి తనను తాను ప్రూవ్ చేసుకున్నారని అన్నారు. కళా కారులు కూడా బాగా నటించి మెప్పించారని అన్నారు. జబర్దస్త్ అప్పారావు మాట్లాడుతూ మంచి ఇతివృత్తం తో తీసిన ప్రేమా నువ్వెక్కడ టెలి ఎపిసోడ్ మిస్సయిపోతున్న మానవ సంబంధాలను ఆవిష్కరించిందని అన్నారు. ఇంత మంచి ప్రాజెక్టు చేసిన దర్శకుడు బి.ఎస్. చంద్ర శేఖర్ స్వయంగా తనకు సొంత మేనల్లుడు అన్నారు. సినిమా తీయాలనే తన చిరకాల వాంఛ కూడా త్వరలో నిజం అవ్వాలని ఆశించారు. నిర్మాత గౌ శే బా జన్మదిన సందర్భంగా అతిథులు వేదికపై శుభాకాంక్షలు తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ డి.ఎన్.రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ డి. నాగరాజు, సహాయ దర్శకురాలు హేమ తదితరులు పాల్గొన్న కార్యక్రమంలోఎన్ ఎన్ ఆర్ - నాగనబోయిన నాగేశ్వర రావు మాస్టర్ ఆఫ్ శర్మనీగా వ్యవహరించి సభను రసవత్తరంగా నడిపించారు. హౌస్ ఫుల్ బోర్డు పెట్టిన తొలి ప్రీమియర్ షో గా కిక్కిరిసిన ప్రేక్షకుల నడుమ దర్శకుడు బి.ఎస్. చంద్ర శేఖర్ తన భావాలను పంచుకున్నారు. శ్రీ ఆశపు వీరేశ్వర రావు - పుణ్యవతి దంపతుల ఆశీస్సులతో....జి.ఎస్.ఎన్. రెడ్డి సమర్పణలో డి.ఎన్.రాజు ప్రొడక్షన్స్‌నిర్మించినఈప్రేమా... నువ్వెక్కడ?!టెలి ఎపిసోడ్ కుఎడిటింగ్ - డిఓపి - సంగీతం అందించినశ్రీ గీతా ప్రసాద్ ను, నటించిననటి నటులు చలసాని కృష్ణ ప్రసాద్, కోరుకొండ రంగారావు, ఎం. సునీత,కుమారి కె. జోషిత,మాస్టర్ విన్నకోట హర్ష,బండారు రాము,రాజీవ్ లను, మేకప్ అందించిన ధరణిధర్ ను, ప్రొడక్షన్ మేనేజర్ బండారు రామును,ఆపరేటివ్ కెమెరా మెన్ మహ్మద్ షరీఫ్ ను, సహాయ దర్శకురాలు. డి . హేమను, కథ - మాటలు - స్క్రీన్ ప్లే - దర్శకత్వంఅక్షర సారథి బి. ఎస్ చంద్ర శేఖర్ లను వేదికపై అతిథులు ఉచిత రీతిన సత్కరించారు.

# ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయన్న నిర్లక్ష్యం వద్దు

**విజయనగరం క్రైమ్, మే 16, మేజర్‌న్యూస్:** ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికలు తరువాత జరిగిన సంఘటనలు, తీసుకోవాల్సిన భద్రత చర్యలపై విశాఖపట్నం రేంజ్ పరిధిలోని విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాల ఎస్పీలు మరియు ఇతర పోలీసు అధికారులతో విశాఖ రేంజ్ డిఐజి విశాల్ గున్ని, ఐపిఎస్ విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో మే 16న సమీక్షా సమావేశం మరియు జూమ్ మీటింగు నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డిఐజి శ్రీ విశాల్ గున్ని, ఐపిఎస్ గారు మాట్లాడుతూ - గత రెండు మాసాలుగా రేంజ్ పరిధిలో పోలీసు అధికారులు, సిబ్బంది చాలా కష్టపడి, ప్రణాళికాబద్ధంగా క్షేత్ర స్థాయిలో సమర్ధవంతంగా పని చేయడం వలన ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో చిన్న చిన్న సంఘటనలు మినహా ఎన్నికలను ప్రశాంతయుతంగా నిర్వహించుకోగలిగామని, అందుకు కృషి చేసిన అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఎన్నికల తరువాత మన ప్రాంతం ప్రశాంతంగా ఉందన్న నిర్లక్ష్యం వద్దని, మరో 15రోజులు ప్రతీ ఒక్కరూ ఇదే స్ఫూర్తి, నిబద్ధతతో పని చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులు ఉన్నాయని, మన ప్రాంతంలో ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా క్షేత్ర స్థాయిలో మరింత సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పోలింగుకు కొద్ది రోజులు ముందు, పోలింగు రోజు, పోలింగు తరువాత గ్రామాల్లోచోటు చేసుకున్న చిన్న చిన్న సంఘటనల పట్ల నిర్లక్ష్యం వద్దని, ఆయా గ్రామాలను అధికారులు పలుమార్లు సందర్శించాలని, గ్రామ పెద్దలు, గ్రామస్థులతో మమేకమై, వారిని వివాదాలకు దూరంగా ఉండాలని, ఒకరితో ఒకరు శాంతియుతంగా మెలగాలని విజ్ఞప్తి చేయాలన్నారు. గ్రామాల్లో చురుకుగా ఉన్న వ్యక్తులను, రాజకీయంగా వివాదాలు సృష్టించే వ్యక్తులను గుర్తించి, వారిని పోలీసు స్టేషనుకు పిలిచి, కౌన్సిలింగు చేయాలని, క్షేత్ర స్థాయిలో రాజకీయ పార్టీలకు అతీతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులను విశాఖపట్నం రేంజ్ డిఐజి ఆదేశించారు. ఓటు వేసేందుకు ఇతర ప్రాంతాల నుండి స్వగ్రామాలకు వచ్చిన వ్యక్తులు వలన ఏమైనా సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న వారిని గుర్తించి, వారిపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలన్నారు. అదే విధంగా వివాదాలు తలెత్తేందుకు అవకాశం ఉన్న గ్రామాలను గుర్తించి, పోలీసు




పికెట్లును ఏర్పాటు చేయాలని, ఆయా గ్రామాల్లో పరిస్థితులను, సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలపాలన్నారు. గ్రామాల్లోకి క్రొత్తగా వచ్చే వ్యక్తులను గుర్తించి, వారు గ్రామానికి ఏ పని మీద వచ్చినది, ఎందుకు వచ్చినది తెలుసుకోవాలని, ఆయా అంశాలను పాయింట్ బుక్కుల్లో నమోదు చేయాలన్నారు. స్థానిక నాయకులు పోలీసు స్టేషనుకు వచ్చే ఫిర్యాదులను తమ రాజకీయ అవసరాలకు వాడుకునే అవకాశం ఉన్నందున, ఏ చిన్న ఫిర్యాదు వచ్చినా, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలన్నారు. ఈ.వి.ఎం.లను భద్రపర్చిన స్ట్రాంగు రూమ్స్ వద్ద మూడంచెల భద్రతను ఇప్పటికే ఏర్పాటు చేసామని, వాటిని నిరంతరం అధికారులు తనిఖీలు చేపట్టి, భద్రతను పర్యవేక్షించాలన్నారు. రాబోయే 15 రోజులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని, ఏ చిన్న సంఘటనను తేలికగా తీసుకోవద్దని, రాజకీయాలకు అతీతంగా పని చేయాలని, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, వివాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న గ్రామాలను, వ్యక్తులను గుర్తించి, ప్రత్యేకంగా నిఘా పెట్టాలని అధికారులను విశాఖపట్నం రేంజ్ డిఐజి శ్రీ విశాల్ గున్ని. ఐపిఎస్ గారు ఆదేశించారు. అనంతరం, ఎన్నికల తరువాత వివిధ పోలీసు స్టేషనుల్లో నమోదైన కేసులను విశాఖ రేంజ్ డిఐజి సమీక్షించి, ఆయా కేసుల దర్యాప్తు ప్రగతిని సమీక్షించి, దర్యాప్తులో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించి, దర్యాప్తులో చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేసారు. జూన్ 4న జరిగే కౌంటింగు నిర్వహించే కేంద్రాల వద్ద కూడా భద్రత ఏర్పాట్లు చేపట్టాలని, వాటిని జిల్లా ఎస్పీలు ముందుగానే సమీక్షించాలని జిల్లా ఎస్పీలను విశాఖపట్నం రేంజ్ డిఐజి విశాల్ గున్ని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో విజయనగరం జిల్లా ఎస్పీ ఎం. దీపిక, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, శ్రీకాకుళం జిల్లా ఎస్పీ శ్రీమతి జి.ఆర్. రాధిక అనకాపల్లి జిల్లా ఎస్పీ కే. వి.మురళికృష్ణ ఎఎస్ఆర్ జిల్లా ఎస్పీ తుషీం సిన్హా, విజయనగరం అదనపు ఎస్పీలు శ్రీమతి అస్మా ఫర్వీన్ శ్రీకాకుళం అదనపు ఎస్పీ శ్రీమతి ప్రేమ్ కాజల్, పార్వతీపురం మన్యం అదనపు ఎస్పీ ఒ.దిలీప్ కిరణ్, పార్వతీపురం ఎఎస్పీ శ్రీజ సునీల్ షరోన్, ట్రెయినీ ఐపిఎస్ ఎం. జావలి, డిఎస్పీలు పి.శ్రీనివాసరావు, ఆర్.గోవిందరావు, ఎ.ఎస్. చక్రవర్తి, జి. మురళీధర్, జి.వి.కృష్ణారావు, ఎస్. అప్పలరాజు, బి.అప్పారావు, కే.వి. సత్యన్నారాయణ, డి.బాలచంద్రా రెడ్డి, వై.సు నీత, జి.నాగేశ్వరరెడ్డి, ట్రైనీ డిఎస్పీలు ఎస్.మహేంద్ర, సిహెచ్. రాజా, పలువురు సిబలు, ఇతర పోలీసు అధికారులు నేరుగాను, జూమ్ మీటింగులో పాల్గొన్నారు.

## 13 వ వార్డు లో అక్రమ షెడ్డు నిర్మాణానికి చర్యలేవి...

**- చక్రం తిప్పుతున్న టౌన్ ప్లానింగ్ స్కాడ్ సిబ్బంది రమేష్**

**- పట్టించుకోని టౌన్ ప్లానింగ్ ఏసీపి శాస్త్రి**



ఆరిలోవ, మే 16 (మేజర్ న్యూస్ )జీవీఎంసీ 13 వార్డు పరిధి, ఆరిలోవ, దారపాలెం లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. జోన్ - 2 టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు చెల్లిస్తే ఎటువంటి అక్రమ నిర్మాణ, అదనపు అంతస్తులైన అయినా దర్జాగా చేపట్టవచ్చు. దారపాలెంలో బి ఆర్ టి ఎస్ రోడ్డు ఆనుకొని అక్రమ నిర్మాణ షెడ్డు పై పత్రికలో వార్తలు వస్తున్న పట్టించుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జోన్ -2, టౌన్ ప్లానింగ్ స్కాడ్ లో పనిచేస్తున్న రమేష్ చక్రం తిప్పుతూ ఏసీపి అధికారి నుంచి సచివాలయం సెక్రటరీ వరకు ఆయనే పెద్ద మొత్తంలో ముడుపులు అందిస్తూ చలామణి అవుతున్నారు. ఏసీపి కి రమేష్ అన్ని సమకూర్చడంపై ఎటువంటి అక్రమ నిర్మాణమైన ఆయన దృష్టికి తీసుకువెళ్లావసరం లేదు. నిర్మాణ యజమానులు తో మాట్లాడుకుని అంతా రమేష్ నడిపిస్తారని పలువురు చెబుతున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ దృష్టి సారించి ఇటువంటి వారిపై కఠిన చర్యలు చేపట్టాలని కోరారు.

# బర్మాక్యాంపులోని దాడి కేసులో నిందితుని అరెస్టు...



మద్రిపాలెం, మేజర్ న్యూస్: కంచరపాలెం పరిధిలోని బుధవారం రాత్రి మహిళలపై జరిగిన దాడి వ్యక్తిగత గొడవలే తప్ప, రాజకీయ ప్రమేయం లేదని డిసిపి మేక సత్తిబాబు వివరణ ఇచ్చారు. ఈ మేరకు గురువారం సాయంత్రం కంచరపాలెం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసింది మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ దాడి కేసును ఓట్లు కోసం జరిగిన దాడిగా తప్పుడు ప్రచారం జరుగుతుందని ప్రచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన కేసు వివరాలను వెల్లడించారు. స్థానిక బర్మా క్యాంప్, నూకాలమ్మ ఆలయం సమీపంలో సుంకర నూకరత్నం కుటుంబంతో నివాసం ఉంటున్నారు. ఆమె ఇంటికి సమీపంలో లోకేష్ తన కుటుంబంతో ఉంటున్నారు. ఈ రెండు కుటుంబాల మధ్య పాత గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చిన్నపాటి వివాదానికి ముందుగా నూకరత్నం, ఆమె కుటుంబ సభ్యులు లోకేష్ ఇంటిపై గొడవకు దిగి, వారి ఇంటిపై బీరు సీసాలు విసిరారు.

ఇంటికి సమీపంలో ఉన్న లోకేష్ కు విషయం తెలిసి అక్కడికి చేరుకొని తన ఇంటిపై గొడవకు వచ్చిన నూకరత్నం ఆమె కుటుంబ సభ్యులను తిట్టడం ప్రారంభించాడు. దీంతో నూకరత్నం, ఆమె కుటుంబ సభ్యులు అక్కడికి రాగా వారిపై లోకేష్ కర్రతో దాడి చేయగా నూక రత్నం, ఆమె కుమార్తె, మరో యువకునికి గాయాలయ్యాయి. దీంతో గాయాలపాలైన వారంతా కేజీహెచ్ వెళ్లి అత్యవసర విభాగంలో చేరారు. అక్కడ బాధితులిచ్చిన ఎమ్మెల్సీ రిపోర్టు ప్రకారం పోలీసులు దాడికి పాల్పడిన లోకేష్, మరో నలుగురిపై కేసు నమోదు చేశారు. లోకేష్ ను రిమాండ్ కి తరలించారు. సమావేశంలో ఏసిపి అన్నెపు నరసింహామూర్తితో పాటు సిఐ ఎస్ భాస్కరరావు కంచరపాలెం ఎస్సై దివ్యభారతి పాల్గొన్నారు

## అపోలో హాస్పిటల్స్‌లో అరుదైన ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స

ఆరిలోవ , మే 16, (మేజర్ న్యూస్ ) ఆరిలోవ హెల్త్ సిటీ లోగల అపోలో హాస్పిటల్స్‌లో ప్రొఫెసర్, హెచ్ ఓ డి డా. అబ్దుల్ %ఐ% ఖాన్ అరుదైన సున్నితమైన ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స (పెరోనియల్ టెండోస్కోపిక్ టెనోసినోవెక్టమీ) నిర్వహించారు24 ఏళ్ల మగ రోగి 1 సంవత్సరం నుండి చీలమండ వెలుపల నొప్పి వాపుతో బాధపడుతున్నాడు. అతను విశ్రాంతి, నొప్పి నివారణ మందులు, బ్రేస్, ఫిజియోథెరపీ స్టెరాయిడ్ ఇంజెక్షన్లను ప్రయత్నించారు . అతని ఎన్ఆర్ఐ



స్కాన్ పెరోనియల్ టెనోసైనోవైటిస్‌ని నిర్ధారించింది.డాక్టర్ ఖాన్ పెరోనియల్ టెండోస్కోపిక్ టెనోసైనోవెక్టమీని చేశారు.రోగి బాగా కోలుకున్నాడు. 24 గంటల్లో డిశ్చార్జ్ అయ్యాడు.మన ఏపీ రాష్ట్రంలో చీలమండ వెలుపల ఇలాంటి సున్నితమైన టెండోస్కోపిక్ శస్త్రచికిత్స జరగడం ఇదే తొలిసారి. రోగి అతని కుటుంబం డాక్టర్ ఖాన్ అపోలో హాస్పిటల్స్ మేనేజ్‌మెంట్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్టిపిసి సింహాద్రిలో స్వచ్ఛత పఖ్వాడా ప్రారంభం

పరవాడ మే 16 మేజర్ న్యూస్ఎన్టిపిసి సింహాద్రిలో స్వచ్ఛత పఖ్వాడా కార్యక్రమం ప్రారంభమైంది. మే 16 గురువారంనుండి ప్రారంభమైన స్వచ్ఛత పఖ్వాడా మే 31 వరకు నిర్వహించనున్నరు.స్వచ్ఛతా పఖ్వాడా మొదటి రోజున, ప్రాజెక్ట్ హెడ్ సంజయ్ కుమార్ సిన్హా సవ్యాస్ భవనంలో ఉద్యోగులకు పరిశుభ్రత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ప్లాంట్ హెడ్ సిన్హా మాట్లాడుతూ పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ మరియు జాతిపిత మహాత్మా గాంధీ ఆలోచనలను అందరూ ఆచరణలోకి తీసుకుందామని అన్నారు.15 రోజుల పాటు జరిగే పరిశుభ్రత పఖ్వాడాలో ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి అధికారులు , రష్మీ రంజన్ పరిదా సురేష్ జాన్ డేవిడ్ (జిఎంఆపరేషన్స్ %ం% మెయింటెనెన్స్), నోవాహు గడ్డం , పద్మప్రియ , శ్రీ బిబి పాత్ర ,యూనియన్ మరియు అసోసియేషన్ ప్రతినిధులు,ఉద్యోగులు హాజరయ్యారు.




## 19న విద్యార్థులకు జూలో పోటీలు

ఆరిలోవ : ఇందిరాగాంధీ జూ పార్కులో ఈనెల 19న ఒకటో తరగతి నుంచి పీజీ విద్యార్థులకు జీవ వైవిధ్య పరిరక్షణపై పోటీలతోపాటు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జూ క్యూరేటర్ నందని సలారియా ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవ వైవిధ్య బోర్డు జాతీయ స్థాయి వేడుకలను నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు జీవవైవిధ్యంపై అవగాహనతో పాటు పోటీలు నిర్వహించనున్నామన్నారు. జూ బయోస్కోప్‌లో 19న ఉదయం 10 గంటల నుంచి ఈ పోటీలు జరుగుతాయన్నారు. విజేతలకు బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ఆసక్తి గల వారు 78936 32900 నంబర్‌ను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఆ రోజు విద్యార్థులకు జూలో ఉచిత ప్రవేశం ఉంటున్నారు. ఉదయం 10 నుంచి 11 గంటలు వరకు వ్యాసరచన, ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటలు వరకు చిత్రలేఖనం, మధ్యాహ్నం 3 నుంచి 4 గంటలు వరకు వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 1 నుంచి 5వ తరగతి వరకు, 6 నుంచి 10వ తరగతి వరకు, ఇంటర్మీడియట్ నుంచి పీజీ వరకు బ్యాచ్‌లుగా విడదీస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఇగ్నోలో జూలై అడ్మిషన్లు ప్రారంభం

మేజర్ న్యూస్ విశాఖపట్నం :ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) లో జులై 2024 విద్యాసంవత్సరానికి గానూ వివిధ దూరవిద్యా కోర్సులతోపాటూ ఆన్లైన్ కోర్సులలో ప్రవేశాలకు ప్రకటన జారీ చేసింది. విశ్వ విద్యాలయం అందిస్తోన్న అన్ని సర్టిఫికెట్, డిప్లొమా, పిజి డిప్లొమా, డిగ్రీ, అన్ని పీజీ కోర్సులలో ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. ఈ అడ్మిషన్లు ఆన్ లైన్ ద్వారా పొందవలసి ఉంటుంది. ఇగ్నో వెబ్సైట్ లో ఉన్న అడ్మిషన్ల లింక్ ద్వారా అడ్మిషన్లు పొందవచ్చు. అన్ని కోర్సులలో ప్రవేశాలకు గడువుతేదీ జూన్ 30, 2024. వివిధ దూరవిద్యా కోర్సులతోపాటూ ఐదు రకాల ఎంబీఏ డిగ్రీలను ఇగ్నో అందిస్తోంది. సాధారణ ఎంబీఏ తో పాటుగా ఎంబీఏ (హెచ్ ఆర్), ఎంబీఏ (మార్కెటింగ్), ఎంబీఏ (ఫైనాన్స్), ఎంబీఏ (ఆపరేషన్స్) అనే ఈ ఐదు రకాల ఎంబీఏలకు ఏ ఐ సి టి ఇ గుర్తింపు ఉంది. ఈ ఐదు ఎంబీఏ లు దూరవిద్యా విధానంలో అందుబాటులో ఉన్నాయి. దూరవిద్య ఎంబీఏ తో పాటు పూర్తి ఆన్ లైన్ మాధ్యమంలో కూడా ఎంబీఏ ప్రవేశాలు ఉన్నాయి. ఈ ఐదు రకాల ఎంబీఏ లలో ప్రవేశానికి ఎటువంటి ప్రవేశ పరీక్ష అవసరంలేదు.ఇంగ్లీషు సాహిత్యం, భాష, వేద విజ్ఞానం, వేద గణితం, సంస్కృతం, జ్యోతిష్యం, గ్రామీణాభివృద్ధి, జర్నలిజం, చేపల పెంపకం, డైరీ టెక్నాలజీ, అర్థ. వాణిజ్య శాస్త్రాలు,

చరిత్ర, పర్యాటకం, పర్యావరణం, వైద్యం, విద్యారంగం ఇలా ఎన్నో రంగాలకు సంబధించి ఇగ్నో కొత్తగా కోర్సులను ప్రవేశ పెట్టింది. విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలో విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, ఏలూరు, కాకినాడ తదితర ప్రాంతాలలో ఉన్న ఇగ్నో అధ్యయన కేంద్రాలలో ఈ కోర్సులు అందుబాటులో ఉంటాయి. మరింత సమాచారానికి ఇగ్నో అధ్యయన కేంద్రాలనుగానీ, ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని గానీ సంప్రదించవచ్చునని ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ గొనిపాటి ధర్మారావు ఓ ప్రకటనలో తెలిపారు.